మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త



# కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
పేదింటి అడబిడ్డల పెళ్లిళ్లకు పెద్దన్న సిఎం కెసిఆర్ అని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. క్యాంపు కార్యాయలంలో అదివారం సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్ మండలాలకు చెందిన 189 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను అందజేసి మాట్లాడారు. అడబిడ్డల అత్మీయ బంధువుగా సిఎం కెసిఆర్ చేదోడు వాదోడుగా ఉడుతా భక్తిగా ప్రభుత్వం సాయం అందిస్తుం దన్నారు.సిద్దిపేట ప్రభుత్వ అసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వివిధ సంఘటనలో మృతి చెందిన బిఆర్‌ఎస్ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ బీమా చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజు, మాజీ చైర్మన్ రాజనర్సు, పట్టణ బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, సాకి అనంద్, ప్రభాకర్‌వర్మ, ఒగ్గు బాలకృష్ణ యాదవ్, శ్రీహరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**ఝరాసంగం, జనవరి 8, ప్రభాతవార్త:**
ఆధ్యాత్మికతకు నెలవైన మండ లంలోని బర్దీపూర్‌గ్రామంలోని శ్రీదత్తగిరి ఆశ్రమంలో ఆదివారం ముదిరాజ్ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. జహీరాబాద్ ముదిరాజన సంఘం తాలుకా క్యాలెండర్‌ను ఆదివారం ఆశ్రమ పీఠాధిపతి వైర్యా శిఖామణి 108 శ్రీశ్రీశ్రీ అవదూతగిరి మహారాజ్ (అప్పగారు), ఉత్తరాధికారి డాక్టర్ సిద్దేశ్వర మహారాజ్‌లు ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. డివిజన్ పరిధిలోని జహీరాబాద్, న్యాల్‌కల్, కోహీర్, రాయికోడ్, మొగుడంపల్లి, ఝరాసంగం మండలాల సంఘాల బాధ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం తాలుకా అధ్యక్షులు నారాయణ ముదిరాజ్, నాయకులు సంగప్ప ముదిరాజ్, గోపాల్, శంకర్, శ్రీశైలం, బరూర్ దత్తాత్రి, మాణయ్య, సున్నం సత్యనారాయణ, విఠల్, సుధాకర్, శివరాజ్, రాజు, రవి, అశోక్, విశ్వనాథ్ పాల్గొన్నారు.



రేణుక ఎల్లమ్మకు బంగారు పాదుకలను బహుకరిస్తున్న దృశ్యం

## రేణుక ఎల్లమ్మకు బంగారు పాదుకలు బహూకరణ

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి 8 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని పసుపులేరు ఒడ్డున వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవికి హైదరాబాద్‌కు చెందిన బండారి నితిన్ గౌడ్, మధుశ్రీ దంపతులు ఆదివారం అమ్మ వారికి బంగారు పాదుకలు బహుకరించారు. వీరికి పుత్ర సంతానం వాహిన్ గౌడ్ జన్మించిన శుభ సందర్బంగా రేణుక అమ్మ వారికి సుమారు 71 గ్రాములతో ఒక జత బంగారు పాదుకలు, రెండు బం గారు చేతులు, ఒక బంగారు తొట్టెలను బహుకరించారు. కాగా నితిన్ గౌడ్, మధుశ్రీ దంపతులు వృత్తి రీత్యా అమెరికాలో ఉంటున్నారు. ఈ కార్యక్రమంలో మధుశ్రీ తల్లిదండ్రులు గూడెం మాలతి గౌడ్, వెంకటయ్యగౌడ్, మెదక్ పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు గడ్డమీది కృష్ణాగౌడ్, దేవాలయం కమిటీ అధ్యక్షులు కొండ సురేందర్‌గౌడ్, భిక్షపతిగౌడ్, చింతకింది కృష్ణాగౌడ్, రవీందర్‌గౌడ్, ఆలయ అర్చకులు శ్రీనివాసశర్మ, మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు కాకులవరం వేదవ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవేంకటేశ్వరుని కళ్యాణ మహోత్సవం



వెంకటేశ్వరస్వామి కళ్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

**వర్గల్, జనవరి 8 (ప్రభాతవార్త):** ప్రసిద్ధ వర్గల్ శ్రీవిద్యాధరి క్షేత్రంలో ఆదివారం శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరి గింది. ఈ సందర్బంగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయ వరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేదమూర్తులైన బ్రాహ్మ ణోత్తముల మంత్రోశ్చరణలు, భక్తజనుల జయ జయ ధ్వనుల మధ్య సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన కళ్యాణ వేదికపైకి భూదేవి, శ్రీదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి వారిని అధిష్టింపజేశారు. అనంత రం సుమారు 2 గంటల పాటు నిర్వహించిన స్వామివారి కళ్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణం స్మరింపజేయగా ఎదుర్కోలు ఉత్సవం, కంకణధారణ, తలంబ్రాల సమర్పణ తదితర కార్యక్రమాలు విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తజనులను కనువిందుచేసింది. కాగా శ్రీ జనార్ధనానంద సరస్వతి స్వామి సంస్కృత ట్రస్టు విద్వస్సభ స్మార్త పరీక్షల నిర్వహణ కార్యక్రమంలో భాగంగా ఈ కళ్యాణ మహోత్సవం జరుగగా సీనియర్ ఐఎఎస్ అధికారి రమణాచారి, ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.

## వీరశైవ సమాజం చౌకీమఠం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం



నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ దృశ్యం

**సదాశివపేట, జనవరి 8, ప్రభాతవార్త:** బసవ సేవాసదన్‌లో వీరశైవ సమాజం చౌకీమఠం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం షటస్థల బ్రహ్మ శ్రీశ్రీశ్రీ 108 శివయోగి శివాచార్య తంగడపల్లి ఆశీస్సులతో అధ్యక్షులుగా చీలమల్లన్న, ప్రధాన కార్యదర్శిగా పిల్లోడి విశ్వనాథం, కోశాధికారిగా పులిమామిడి వీరేశం, ఉపాధ్యక్షులుగా కొవూరి విజయ్ కుమార్, గంతల బస్వరాజ్, సంయుక్త కార్యదర్శులు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు, సభ్యులు ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బిబిపాటిల్ మాట్లాడుతూ వీరశైవులంతా అన్ని రంగాల్లో రాణించాలని, మహాత్మా బసవేశ్వరుడు చూపిన దారిలో నడవాలన్నారు. రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పోరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ చింతా ప్రభాకర్ మాట్లా డుతూ నూతనంగా ఏర్పడిన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలి పారు. వీరశైవులందరు అన్ని రంగాల్లో ఉన్నతమైనటువంటి స్థానాల్లో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లోడి జయమ్మ, గౌరవ అధ్యక్షులు శ్రీశైలం, చైర్మన్ శివకుమార్, సంగారెడ్డి జిల్లా వీరశైవ సమాజం అధ్యక్షులు ప్రసాది మధు శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అన్మిశెట్టి జయప్రకాష్, రాజేశ్వర్, కార్యవర్గ సభ్యులు, వీరశైవ సమాజం చౌకీమఠం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మల్లన్న సన్నిధికి తరలి వచ్చిన భక్త జనం

**కొమురవెల్లి, జనవరి 8, ప్రభాతవార్త :** కొమురవెల్లి శ్రీమల్లికార్జున స్వామి అలయానికి అదివారం భక్తులు భారీగా తరలివచ్చారు. అదివా రం సెలవు దినం కావడంతో భక్తులు పిల్లలతో వచ్చి స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కొందరు స్వామి వారికి అభిషేకం, నిత్య కల్యాణోత్సవంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో భక్తిశ్రద్దలతో బోనం సమర్పించారు. రాతిగీరలు వద్ద ప్రదక్షణలు, కోడెల స్థంబం వద్ద కోడెలు కట్టి పూజలు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని అలయ పాలక మండలి, అధికారులు తగు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో అలయ ఈవో బాలాజీ, ఏవో అంజయ్య, చైర్మన్ గీస భిక్షపతి, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అలయ సిబ్బంది, ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.



స్వామి వారికి బోనాలు తీసుకెళ్తున్న భక్తులు

# పద్మశాలీల అభివృద్ధికి సహకరిస్తా

### మంత్రి తన్నీరు హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
దేవుడు ఇచ్చిన శక్తి మేరకు పద్మశాలీల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని వడ్డెపల్లి దయానంద్ ఫంక్షన్ హాల్‌లో అదివారం నిర్వహించిన జిల్లా పద్మ శాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారో త్సం సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పద్మశాలీలు ఐక్యంగా ఉంటూ రాజకీయంగా, ఆర్థికంగా ముందుకు రావా ల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో బిఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం కెసిఆర్ పద్మశాలీలకు రాజకీయ రంగంలో అధిక ప్రాధాన్యతనిస్తున్నారని తెలిపారు. గూడు లేని పేద పద్మశాలీలకు డబుల్ బెడ్ రూంలు కేటాయించడం జరుగుతుందన్నారు. పద్మశాలీల అభ్యున్నతి కోసం ప్రభుత్వపరంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఇప్పటికే జిల్లాలో పద్మశాలీల సంక్షేమ భవనాలు నిర్మించడం జరిగిందని ఇంకా అవసరం ఉన్న చోట నిర్మిస్తామన్నారు. నూతనం జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులుగా ఎన్నికైనా డాక్టర్ కస్తూరి సతీష్ పద్మ శాలి సమాజ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని



మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

తెలిపారు. డాక్టర్ సతీష్‌పై మరింత బాధ్యత పెరిగిం దన్నారు. పద్మశాలి సమాజం కోసం ఉద్యమించిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలను రాష్ట్ర వ్యాప్తం గా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ కొండా లక్ష్మణ్‌బాపూజీ ఆశయాలకు అను గుణంగా పనిచేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎల్.రమణ, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, పవర్ లూం అండ్ టెక్స్ టైల్స్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ కస్తూరి సతీష్, పద్మశాలి సంఘం రాష్ట్రనాయకులు బూర మల్లేశం, కోహెడ ఎంపిపి కొక్కుల కీర్తన తదితరులు మాట్లా డారు. అనంతరం జిల్లా పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం చేత మంత్రి హరీష్‌రావు ప్రమాణ స్వీకా రం చేయించారు. ఈసందర్బంగా పద్మశాలి సంఘం నూతన క్యాలెండర్‌ను అతిథులు అవిష్కరించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రతినిధులు గుండు భూపేష్, డాక్టర్ స్వామి, కాముని రాజేశం, ప్రభాకర్, ముదిగొండ శ్రీనివాస్, చేర్యాల వెంకన్న, శ్రీశైలం, వేముల నాగేష్, వైకుంఠం, బిక్షపతి, కాముని శ్రీనివాస్, కాముని ఉమేష్‌చంద్ర, కాముని భూపతి, మార్కండేయులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ నాయకుల కోసమే అలైన్‌మెంట్ మార్పు

### రింగ్‌రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు అండగా ఉంటాం... టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజేయులుగౌడ్

**నర్సాపూర్, జనవరి 8, ప్రభాతవార్త:**
రింగ్‌రోడ్డులో కొన్ని గ్రామాల్లో అధికార పార్టీ నాయకుల భూములు పోకుండా అలైన్మెంట్‌ను మార్పులు చేశారని టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్ అన్నారు. ఆదివారం రెడ్డిపల్లి గ్రామం సమీఫంలో రింగ్‌రోడ్డులో భూములు కోల్పో తున్న రైతులతో కలిసి టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్ అధ్వర్యంలో ధర్నా నిర్వహిం చారు. ధర్నాలో రింగ్‌రోడ్డు మాకొద్దు మాభూములు మాకు కావాలి, ప్రాణాలైన అర్పిస్తాం మాభూములు కాపాడుకుంటాం అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్బంగా టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ నర్సాపూర్ నియో జక వర్గంలో రింగ్ రోడ్డు అలైన్మెంట్ లో మార్పులు ఎందుకు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ముందుగా పెద్దచింతకుంట గ్రామంలో నుండి ఈ సర్వేలు నిర్వహించగా తిరిగి మళ్లి రెడ్డిపల్లి గ్రామం నుండి రింగ్ రోడ్డు పర్వే చేయడం ఎంత వరకు సమంజసమని అన్నారు. కాగా రెడ్డిపల్లి గ్రామంలోని చెరువు మధ్యలో నుండి సర్వే నిర్వహించారు దీంతో రెడ్డిపల్లి గ్రామస్తుల పంట భూములు చాలా వరకు కోల్పోతున్నారని అన్నారు. ఈ రైతులకు ఎకరా అర ఎకరా భూములున్న పేదవారున్నారని తెలిపారు. ఉన్న ఎకరా అర ఎకరం భూములు కోల్పోతే వారు ఎలా బతుకుతారని అన్నారు. దీంతో రైతులు



రెడ్డిపల్లి సమీపంలో రైతులతో కలిసి ధర్నా చేస్తున్న టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్

రెండు పంటలు పండే భూముల నుండి సర్వేలు చేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. భూసేకరణ ముందు గ్రామాల్లో రైతులతో సమావేశాలు నిర్వహించకుండా పరిహారం ఎంత ఇస్తారు, భూమికి బదులు భూమి ఇస్తారా అని తెలుసుకోకుండా అకస్మాత్తుగా సర్వే నిర్వహించడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాధ్యమై నంత వరకు రైతుల భూములు పోకుండా ప్రభుత్వ భూముల్లోనుండి సర్వేల నిర్వహించాలన్నారు. కొద్ది పాటి భూములున్న రైతులు వాటినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న పేద ప్రజల పొట్టగొట్టి ప్రభు త్వం ఎవరి కోసం ఈ రోడ్డు వేస్తున్నరని ప్రజలు నిలదీస్తున్నారని తెలిపారు ఈ భూముల కాపాడటం కోసం తమ ప్రాణాలైన వదలుకంటామని రైతులు తెగేసి చెబుతున్నారు. ఈమేరకు రైతులకు న్యాయం జరిగే వరకు ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తా మని టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు, రెడ్డిపల్లి ఉప సర్పంచ్ అశోక్‌గౌడ్,సోమన్నగారి భూమాగౌడ్, గుడ్డి నిరంజన్ గౌడ్, ఎస్.కృష్ణాగౌడ్, కలందర్‌గౌడ్ సత్యనారాయణ గౌడ్, కుర్మ రాజు, గుడ్డి దశరథగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, గుడ్డి మల్లేషం, నాగభూషణం, నక్క ప్రభాకర్, నక్క విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో క్రికెట్ టోర్నమెంట్

**నర్సాపూర్, జనవరి 8, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఎన్‌పిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం శివ్వం పేట మండల జడ్పిటీసీ పబ్బ మహేశ్‌గుప్త సందర్శించారు. ఈ సందర్బంగా పోలీస్ టీం జట్టు నర్సాపూర్ జట్ల మధ్య కొనసాగుతున్న మ్యాచ్‌ను ఆయన తిలకించారు. అనంతరం మొదటి మ్యాచ్‌లో రుస్తుంపేట టీం క్రీడాకారుడు రమేశ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సాధించగా అతడికి నర్సాపూర్ సిఐ షేక్ లాల్ మధార్‌తో కలిసి పబ్బమహేశ్‌గుప్త రమేశ్ కు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట శివ్వంపేట సర్పంచ్ పత్రాల శ్రీనివాస్‌గౌడ్, వార్డు సభ్యులు పోచాగౌడ్, కొండల్ తదితరులున్నారు.



రమేష్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందజేస్తున్న సిఐ షేక్ లాల్ మదార్, జడ్పిటిసీ మహేష్‌గుప్త

## ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**నర్సాపూర్, జనవరి 8, ప్రభాతవార్త:** ఆల్ ఇండియా బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం మెదక్ జిల్లా కమిటీ అధ్వర్యంలో రూపొందించిన 2023 సంవత్సర నూతన క్యాలెండర్ ను ఆదివారం హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చేతుల మీదుగా ఎఐ బేస్ నాయకులతో కలిసి నూతన క్యాలెండర్ ను ఆవిస్కరించారు.నర్సాపూర్ నియోజకవర్గంలోని ప్రతి గిరిజన తండాకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సహకారంతో సిసి రోడ్లు, బిటీ రోడ్ల నిర్మాణం కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసినందులకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ ఆహార సంస్థ ఐదు రాష్ట్రాల జనరల్ మేనేజర్ చత్రునాయక్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, టిఆర్‌ఎస్ యూత్ జిల్లా అధ్యక్షులు సుధీర్‌రెడ్డి,బంజారా ఎంప్లాయ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు చాందీరామ్, ప్రధాన కార్యదర్శి సామ్యానాయక్, గౌరవ అధ్యక్షులు కిషన్, అసోసియెట్ అధ్యక్షులు తారాసింగ్, కోశాధికారి చరణ్‌సింగ్, ఉద్యోగులు రతన్, మదన్, విజయ్ సింగ్, రవిందర్, రమేశ్, చక్రుసింగ్, బీమ్లా , రాంసింగ్, దీప్లా,కళారాములు, ప్రసాద్ పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన ఏడుపాయల

**పాపన్నపేట, జనవరి 8, ప్రభాతవార్త:**
కోరి వచ్చిన భక్తుల కోరికలు తీర్చుతూ కొంగు బంగారు తల్లిగా విరాజిల్లుతున్న ఏడుపాయల వన దుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం సెలవు రోజు కావడంతో పాటు ఆంగ్ల నూతన సంవత్సరం తోడవడంతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికిచేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరా పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు, ఒడిబియ్యం, కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్, ఇఓ సార శ్రీనివాస్‌లు పాలక మండలి బాధ్యులు, ఆలయ సిబ్బందితో కలసి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయానికి చేరుకున్న భక్తులతో ఆలయ పూజారులు శంకర్ శర్మ, రాజశేఖర్ శర్మ, రాము శర్మ, నాగరాజు శర్మ, పార్థివ శర్మలు వేద మంత్రాలు వల్లిస్తూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పాపన్నపేట పోలీసు ఠాణా ఎస్ఐ విజయ్‌కుమార్ తన సిబ్బందితో ఆలయ పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.





భక్తుల పూజలు అందుకుంటున్న ఏడుపాయల వనదుర్గా భవాని మాత, అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తుల



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

## స్థానికంగా ఉండని వార్డెన్లపై చర్యలు తీసుకోవాలి

**మిరుదొడ్డి, జనవరి 8, ప్రభాతవార్త :** సాంఘీక సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచా లని విద్యార్థులకు అందుబాటులో ఉండని వార్డెన్‌లపై చర్యలు తీసు కోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ డిమాండ్ చేశారు. అదివారం అయన మాట్లాడుతూ ఏ ఒక్క హాస్టల్‌లో కూడా వార్డెన్లు అందుబాటులో లేరని జిల్లా అధికారులు హాస్టళ్లను సందర్శించి స్థానికంగా ఉండని వార్డెన్లపై చర్యలు తీసుకోవాలన్నారు. బడ్జెట్ సమావేశాల్లో హాస్టల్ల విద్యార్థుల కోసం ప్రత్యేక బడ్జెట్‌కు కేటాయించాలన్నారు. మూసి వేసిన హాస్టళ్లను తిరిగి తెరిపించాలన్నారు. హాస్టల్ విద్యార్థుల పట్ల ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన అందోళనలు చేస్తామన్నారు. సమా వేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రెడ్డమైన అరవింద్, నవీన్, శేఖర్, అనిల్, రవి తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన సంగమేశ్వర ఆలయం



కేతకి ఆలయంలో శివదీక్షను స్వీకరిస్తున్న భక్తుల దృశ్యం

**ఝరాసంగం, జనవరి 8, ప్రభాతవార్త:** దక్షిణకాశీగా భక్తులచే నిత్యపూజ లందుకుంటున్న ఝరాసంగంలో పార్వతీదేవి సమేతంగా కొలువున్న శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయం ఆదివారం శివ నామ స్మరణతో పునీత మయింది. మండలంతో పాటు పరిసర మండలాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని శివదీక్షను స్వీకరించారు. ఆలయానికి చేరుకున్న భక్తులు మందుగా అమృతగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి ఆలయ అర్చకులతో శివమాలను స్వీకరించి దీక్షను ప్రారంభించారు. మహాశివరాత్రి వరకు దీక్షా పరులు దీక్షాపరులు నిష్ఠనియమాలతో పరమేశ్వరుడిని స్మరిస్తూ ఉంటారు.

## సేవారత్న అవార్డు గ్రహీతకు ఘనసన్మానం

**మర్కుక్, జనవరి 8 (ప్రభాతవార్త):**
మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన మేకల కనకయ్యముదిరాజ్‌కు సేవారత్న అవార్డు రావ డం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండలకేంద్రానికి చెందిన ద్విచక్ర వాహన మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్య క్షుడు రాజు, ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, ప్రధాన కార్య దర్శి గణేష్, నాయకులు నర్సింలు, నరేష్, నందుయాదవ్, సిద్ధు, సురేష్, సాజిద్, గోపి, రమేష్, నరేష్, బాబు, మహేష్, ఆనంద్, వినోద్ పాల్గొన్నారు.



మేకల కనకయ్యముదిరాజ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**వర్గల్, జనవరి 8 (ప్రభాతవార్త):** పురుగులమందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వర్గల్ మండలం సింగాయిపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గౌరారం ఎస్ఐ సంపత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సింగాయిపల్లి గ్రామానికి చెందిన చందా బాలయ్య(52) అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందుల వల్ల మద్యానికి బానిస కావడంతో అతని కుమారులు కొంత భూమిని అమ్మి అప్పులను తీర్చారు. దీంతో మనస్థాపానికి గురైన బాలయ్య శనివారం సాయంత్రం ఇంట్లో పురుగులమందు సేవించి అపస్మారక స్థితిలోకి చేరుకున్నాడు. ఇది గమనించిన కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స చేసిన అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మరణించాడు. బాలయ్య కుమారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అక్రమంగా మట్టి తరలింపు

**బెజ్జంకి, జనవరి 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తోటపల్లి, వీరాపూర్ గ్రామ శివారులోగల కాలువ ఆనకట్ట మట్టిని ఎలాంటి అనుమ తులు లేకుండా ఇష్టారాజ్యంగా పదుల సంఖ్యలో ట్రాక్టర్ల సహాయంతో తరలిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. అక్రమ రవాణాదారులు, గ్రామ ప్రజల అవసరాలను అసరాగా చేసుకొని రాత్రి సమయాల్లో సైతం అక్ర మంగా మట్టిని తరలిస్తూ కాలువ రూపురేఖలనే మార్చేస్తున్నారు. ట్రాక్టర్లతో ఇష్టారాజ్యంగా నడుపుతుండడంతో మట్టి రోడ్డు పూర్తిగా ధ్వంసమవుతుందని అలాగే కాలువ పక్కనే ఉన్న పొలాల వద్దకు వెళ్లాలంటే ఇబ్బందిగా మారుతుందని ఇది ఇలానే కొనసాగితే భవిష్యత్‌లో కాలువ అయకట్టలు కనుమరగయ్యే అవకాశం ఉందని రైతులు అరోపిస్తున్నారు.



అక్రమంగా మట్టి తరలిస్తున్న దృశ్యం


జాబ్‌మేళాలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

# జాబ్‌మేళా విజయవంతం

**భారీ సంఖ్యలో హాజరైన నిరుద్యోగులు**

**షాద్‌నగర్, జనవరి 8, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తన కూతురు జ్యోతి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన జాబ్‌మేళా కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది. ఆదివారం షాద్‌నగర్ పట్టణ సమీపంలోని రెడ్‌రోజ్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళాను ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. జాబ్‌మేళాకు నియోకవర్గంలోని ఆరు మండలాల నుంచి భారీ స్థాయిలో నిరుద్యోగ యువతి యువకులు తరలి వచ్చారు. దాదాపు 50 కంపెనీల ప్రతినిధులు యువతి యువకుల సర్టిఫికెట్లను పరిశీలించి, ప్రత్యేక ఇంటర్వ్యూలు నిర్వహించి సుమారు 360 మందిని నేరుగా సెలెక్ట్ చేశారు. అదేవిధంగా మరో 776 మంది యువతి, యువకులను షార్ట్ లిస్ట్‌గా తీసుకున్నారు. అంతకుముందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అన్ని రంగాల్లో దిగ్విజయంగా దూసుకుపోతుందని ఆయన కొనియాడారు. తెలంగాణ రాక ముందు నీళ్ళ, నిధులు, నియామకాల కోసం నానా ఇబ్బందులు పడ్డామని, ఇప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ఆ సమస్యలు తీరుతున్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో లక్షలాది ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని, ఇప్పటికే పలు నోటిఫికేషన్లు సహితం విడుదల అయ్యాయని ఆయన తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్లలో కూడా అనేక మంది యువతకు ఉపాధి అవకాశాలు వెతుక్కుంటూ వస్తున్నాయని ఆయన అన్నారు. నిరుద్యోగ యువతకు కసమే ఇక్కడ జాబ్‌మేళా ఏర్పాటు చేయడం జరిగిందని, వచ్చిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని మంచి కంపెనీల్లో కొలవులు దక్కించుకొని ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడాలని ఆయన యువతకు సూచించారు.

**జాబ్ మేళాను సందర్శించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్**


జాబ్‌మేళాను సందర్శించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో రెడ్‌రోజ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాను తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సందర్శించి నిరుద్యోగ యువతి యువకుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకొని మంచి ఉద్యోగాలు సంపాదించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఎంతో మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో ఆయన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా షాద్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఎంతో మంది ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుండటంతో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ స్థానిక యువతి యువకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ ఛైర్మన్ ఈట గణేష్, మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, వైస్ ఛైర్మన్ నటరాజ్, జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రావణ్, ఎంపీపీ ఖాజాఇద్రీస్, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ మంజులారెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల కష్టాలు తీరుతాయి

**- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్**


నూతనంగా ఎన్నుకున్న కాంగ్రెస్ పార్టీ వార్డు కమిటీ సభ్యులతో వీర్లపల్లిశంకర్

**షాద్‌నగర్, జనవరి 8, (ప్రభాతవార్త) :** ప్రజల ఓట్లతో అందలం ఎక్కిన నేతలు ఆ ఓట్లు వేసిన ప్రజలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అధికార పార్టీ తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఆదివారం షాద్‌నగర్ మున్సిపల పరిధిలోని 12వ వార్డులో పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నూతన వార్డు కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల ఓట్లతో గెలిచిన నాయకులు ప్రజల సమస్యలు పట్టించుకోకపోవడం చాలా బాధకరమైన విషయమని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల కష్టాలు తీరుతాయని ఆయన అన్నారు. ప్రజల సమస్యలు తీర్చుతామని ప్రగల్భాలు పలికి వారి ఓట్లను వేసుకొని తీరా అందలం ఎక్కిన తరువాత ముఖాలు చాటేస్తారని ఆయన ఎద్దేవా చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రతి పేదవాడి కష్టం తీరబోతుందని ఆయన అన్నారు. అనంతరం వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన సుమారు 40 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునాయక్, చిల్కమర్రి మాజీ సర్పంచి పురుషోత్తంరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ జితేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ తాలూకా వర్కింగ్ ప్రెసిడెంట్ ఖదీర్, ముబారక్, గంగ మూవీ సత్తయ్య, గంద్రాతి సాయి, గంద్రాతి రాజేశ్వర్, జాఫర్, గంద్రాతి సత్యం, హరికృష్ణ పాల్గొన్నారు.

## అమ్మా నాన్న ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**కొడంగల్,జనవరి 8ప్రభాతవార్త** సేవా భావాలతో పేదలకు తోడ్పాటునందించడమే అమ్మా నాన్న ఆర్గనైజేషన్ లక్ష్యమని సంస్థ ప్రతినిధులు ప్రవీణ్‌కుమార్,ఆర్మీ వెంకట్రాములు అన్నారుసోషల్ సర్వీసెస్ కొడంగల్ అర్గనైజేషన్ సర్వే నిర్వహిస్తున్న క్రమంలో ఆదివారం మండల పరిధిలోని పాతకొడంగల్‌కు చెందిన దివ్యాంగులకు తమవంతు సహాయంగా కిరాణా సామాగ్రిని అందజేశారు.ఆర్థికంగా కష్టంగా ఉన్నందున వాళ్ళు వాళ్ళ అమ్మ నాన్నతో సంతోషంగా ఉండాలనే సదుద్దేశ్యంతో తమ ఆర్గనైజేషన్ ద్వారా తమవంతుగా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. సంస్థ ప్రతినిధులు అనిల్‌కుమార్,అనంద్‌కుమార్ పాల్గొన్నారు.


దివ్యాంగులకు కిరాణా సామాగ్రిని అందిస్తున్న సంస్థ ప్రతినిధులు

# తెలంగాణను తాకట్టు పెట్టిన కెసిఆర్‌కు బుద్ధి చెప్పాలి

**బిఆర్ఎస్ భూటకం...బిజెపి నాటకం**

**కాంగ్రెస్ కార్యకర్తల సమీక్ష సమావేశంలో వీర్లపల్లి శంకర్**


కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

**నందిగామ జనవరి8,ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమం పేరుతో అధికారం చేపట్టిన కెసిఆర్ తమ కుటుంబాన్ని బాగు చేసుకోవడం తప్పా తెలంగాణకు చేసింది.ఏమి లేదని, 1200మంది అమరుల త్యాగాల కారణంగా సిద్ధించిన తెలంగాణా మరోసారి కెసిఆర్ చేతిలో మోసపోవడానికి సిద్ధంగా లేదని టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు.ఆదివారం నందిగామ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు అధ్యక్షతన జరిగిన మండల కాంగ్రెస్ కార్యకర్తల సమీక్ష సమావేశానికి హాజరైన ఆయన కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు.తెలంగాణ ప్రజలకు మేలు జరగాలని ఎఐసిసి అధినేత్ర సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని,కేంద్రంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ నేతృత్వంలో రాష్ట్రంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు.బిజెపి ఆరాచకాలను ,కులాల మధ్య,మతాల మధ్య విభేదాలు సృష్టిస్తున్న కేంద్రంలో బిజెపి సర్కారు ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను ఎండగడుతూ దేశ ప్రజల ఐక్యత కోసం,అందరిని ఎకతాటిపైకి తెచ్చేందుకు ఎఐసిసి అధినేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారని అన్నారు.కన్యాకుమార్ నుండి ప్రారంభమైన భారత్ జోడో యాత్ర ఈ నెల 26న జమ్ముకాశ్మీర్‌లో ముగుస్తుందన్నారు.రాహుల్ గాంధీ స్పూర్తితో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి,జనవరి26న హాత్ సే హాత్ జోడో యాత్రను చెబట్టబోతున్నారని చెప్పారు.రేవంత్ రెడ్డి, సారథ్యంలో కొనసాగుతున్న యాత్రకు మద్దతుగా షాద్‌నగర్ నియోజకవర్గం కేంద్రంలో కనివిని ఎరుగనని రీతిలో హాత్ సే హాత్ జోడో యాత్రను 26న ప్రారంభిస్తామన్నారు.ఈ యాత్రకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ ,కార్యకర్తలంతా ఉప్పెనలా తరలివచ్చి దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ గరిబోళ్ల పార్టీ అని కాంగ్రెస్ హాయాంల్లోనే ఇందిరమ్మ ఇండ్లు,ప్రభుత్వ భూములిచ్చిందని కాంగ్రెస్ సంక్షేమ పథకాలతో ప్రజలు, రైతులు సుభిక్షంగా,సౌభాగ్యంగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలను స్వంత పార్టీ నాయకులకు కట్టబెట్టడం దుర్మార్గమన్నారు.డబుల్ బెడ్ రూం,ఇళ్లలో అర్హులన విస్మరిస్తే పెద్ద ఎత్తున్న ఆందోళన చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు.ఎవరేన్ని కుట్రలు పన్నిన,భయపెట్టిన,భయం భ్రాంతులకు గురి చేసి పోలీసు కేసులు పెట్టించిన అదురొద్దు బెద్దరొద్దని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ధైర్యం నూరిపో శారు. కార్యకర్తలందరూ ఒకరిపై ఒకరు బేదాభిప్రా యాలను వీడనాడి పార్టీ బలోపేతానికి సైనికులవలే పని చేసేందుకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు బాబు అలీఖాన్,పి. రఘు,పురుషోత్తం రెడ్డి,జితెందర్ రెడ్డి,ఎంపి టిసిలు కొమ్ము కృష్ణ,చంద్రాపాల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిల్లెల రాంరెడ్డి,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేవల్లే శంకరయ్య గౌడ్,సింగిల్ విండో వైస్ ఛైర్మన్ జంగ రజనీకాంత్,జిల్లా ఎస్సీ విభాగం కన్వీనర్ బొమ్మగళ్ల నర్సింహ్మా,మేకగూడ సర్పంచ్ పాండురం గారెడ్డి, మండల ఎస్టీ సేల్ అధ్యక్షుడు శ్రీనునాయక్, నాయకుడు సూక్యానాయక్, పసుల బుచ్చయ్య,అబ్దుల్ ఘని, రూప్‌సింగ్, బి.జంగయ్య గౌడ్,శివ్వగల సుమన్, మామిడి పల్లి,సతీష్, తాళ్ల గూడ సత్తయ్య,రంగాపూర్, జ్ఞానేశ్వర్,శ్రీను, నారాయణ, టైలర్ కృష్ణ,రఘుపతిరెడ్డి, బి.జంగయ్య గౌడ్, చంధర్, చిల్కమారి నర్సింలు, తదితరులు ఉన్నారు.


జాతర ఉత్సవాల సమావేశంలో మాట్లాడుతున్న కాసాని జ్ఞానేశ్వర్

## గ్రామ దేవతలను పూజించడంతో మనసుకు ప్రశాంతత

**తెలంగాణ రాష్ట్ర టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్**

**మొయినాబాద్,జనవరి 08, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలోని నాగిరెడ్డి గూడ గ్రామంలో జోరుగా భ్రమ్మరాంభిక మల్లి కార్జున స్వామి జాతర నిర్వహించారు, ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిలుగా తెలంగాణ రాష్ట్ర టీడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ హజరాయ్యారు, ఈ సందర్భంగా ఆయన స్వామి, అమ్మవార్లకు ప్రతేకంగాంగా పూజలు నిర్వహించారు, కాసాని జ్ఞానేశ్వర్ కు గ్రామ యాదవ సంఘం పెద్దలు, సభ్యులు, సర్పంచ్, యాదవ సంఘం సోదరులు కలిసి శాలువాతో సన్మానించారు, ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రతీకలైన గ్రామ దేవతలకు పూజించడం మనసుకు ఎంతో ప్రశాంతత లభిస్తుందని అన్నారు, అనాది కాలం నుండి ప్రజలను, రైతులను, సుక సంతోపాలతో గ్రామ దేవుళ్లు, దేవతలు రక్షిస్తున్నారని అన్నారు, అశేషంగా మండలం నుండి భక్తులు పెద్ద ఎత్తున హజరయ్యారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసి సెల్ రాష్ట్రన అధ్యక్షుడు శ్రీపతి సతీష్, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యాదర్శి వెంకటేష్ రెడ్డి, మొయినాబాద్ మండల సీనియర్ నాయకులు మాధవరెడ్డి సర్పంచ్ సురేష్ గైడ్, ఎంపీటీసీ అర్జున్, భిక్షపతి యాదవ్, అశోక్ యాదవ్ తధితరులు పాల్గోన్నారు.

## బిజెపిలోకి కొనసాగుతున్న వలసల పరంపర

**-గిరిజనుల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం**

**-బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్‌కుమార్**


తుప్పెర్ల గడ్డా తాండా వాసులతో బిజెపి నాయకులు

**యాలాల జనవరి 8,ప్రభాతవార్త :** యాలాల మండలంలో బిజెపిలోకి వలసల పరంపర కొనసాగుతూనే ఉంది.గత నెలలో కోకట్,పేర్కంపల్లి,ఎన్కేపల్లి గ్రామల్లోంచి యువకులు భారతీయ జనతా పార్టీలో చేరగా,తాజాగా తుప్పెర్లగడ్డా తాండాకు చేందిన యువకులు,పెద్దలు,గ్రామస్తులు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్,జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడుల సమక్షంలో బిజెపి కండువా కప్పుకున్నారు.తటస్తులు,వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తల చేరికతో యాలాల మండలంలో బిజెపి చాపకింద నీరులా రోజురోజుకూ పటిష్టంగా మారుతోందని చెప్పవచ్చు.ఈ సందర్భంగ ముఖ్య అథితులు యు.రమేష్,మురళీకృష్ణగౌడులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న అవినీతి రహిత పాలనకు ఆకర్షితులై గిరిజనలు స్వచ్చందంగా బిజెపిలో చేరుతున్నారని తెలిపారు. తెలంగాణ సర్కార్‌లో గిరిజనులకు,ఆదివాసులకు సరైన గుర్తింపు లేకుండా పోయిందని విమర్శించారు. గిరిజన,ఆదివాసి తెగకు చెందిన మహిలను భారత రాష్ట్రపతిగా చేసిన ఘనత బిజెపికే దక్కుతోందని కొనియాడారు.సిఎం కెసిఆర్ పాలనలో గిరిజన తండాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయన్నారు.కనీస, మౌళిక సదుపాలు కరువై ఇప్పటికీ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదనవ్యక్తం చేశారు.తండాల అభవృద్ధి బిజెపితోనే సాధ్యమని వారు పునరుద్ఘాటించారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి సర్కార్ ఏర్పడుతోందని వారు జోస్యం చెప్పారు.యాలాల మండలంలోని గ్రామాలతో పాటు గిరిజన తాండాల నుంచి యువకులు పెద్ద ఎత్తున బిజెపిలో చేరడం సంతోషకరమన్నారు. దశాబ్దాలుగా అన్ని పార్టీలకు ఓట్లేసి గద్దెనెక్కిస్తే అందరూ గిరిజనులను వంచించిన వారేనని వారు ఆరోపించారు.ఈ సారి గంప గుత్తగా బిజెపికి ఓట్లేసి అధికారంలోకి తీసుకురావాలని వారు కోరారు.పల్లె నుంచి పట్నం వరకూ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు.బిజెపితోనే అభివృద్ధి సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో యాలాల మండల బిజెపి అధ్యక్షులు మహిపాల్‌యాదవ్,నాయకులు రామ్యానాయక్, బంటారం భద్రేశ్వర్,విక్రమ్‌రెడ్డి,కృష్ణ,తాండా యువకులు,వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్ఐటీలో 800 మందికి నేత్ర పరీక్షలు

**ఘట్‌కేసర్, జనవరి 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విన్‌విజన్ ఐ ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన శిబిరాన్ని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎన్.వెంకటరమణారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా కళాశాలలో 800 మంది అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కళ్ల జోళ్లు అందించేందుకు ప్రతిపాదనలు చేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఈశ్వర్, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శ్రీనాథ్ కశ్యప్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త రఘురాంరెడ్డి, విన్‌విజన్ ఐఆసుపత్రి మార్కెటింగ్ జనరల్ మేనేజర్ టి.సుధాకర్, టి.నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.


కేపీఆర్ఐటీలో నేత్ర వైద్యశిబిరం నిర్వహిస్తున్న దృశ్యం


సమ్మేళనంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**తలకొండపల్లి జనవరి8,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లిలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.గట్టుఇప్పలపల్లిలో చదివిన 1993వ సంవత్సరానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు హాజరై పూర్వ విద్యార్థుల సమ్మేళలను నిర్వహించారు. సమావేశానికి హాజరైన ఉపాధ్యాయులను ఘనంగా పూలమాలతో సత్కరించారు. మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ....ఇక్కడ చదివిన అనుభవంతోనే తాను ఈ స్థాయిలో ఉన్నానని ఇక్కడ చదివిన అనుభవం ఎంతో గుణపాఠం ఇచ్చిందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కొక్కరు తమ అభిప్రాయాలను వెలిబుచ్చుకున్నారు.గత 30 సంవత్సరాల క్రితం గట్టుఇప్పలపల్లిలో పదవ తరగతి చదివిన మనం 30 సంవత్సరాలుగా చెల్లాచెదురుగా ఎవరికి వారు తెలియకుండా ఉన్నామని వారందరు కలుసుకొని తమ తమ వృత్తులను కుటుంబ వ్యవహార విషయాలను తెలుసుకోవడం సంతోషదాయకమని అన్నారు.అప్పటి ఉపాధ్యాయుల కృషి ఫలితంగానే మేము తమ కాళ్లపై తాము నిలబడే విధంగా ఎదిగినట్లు ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు.ఉపాధ్యాయులు మాట్లాడుతూ...గట్టుఇప్పలపల్లిలో బోధించిన విద్య తమ జీవితంలో మరువలేనిది అన్నారు.ఇక్కడి ఉపాధ్యాయుల కృషి విద్యార్థుల పట్టుదల ఎంతో ఆదర్శవంతమని అభినందించారు.అనంతరం ఒక్కొక్క ఉపాధ్యాయుని పాదాభివందనం చేస్తూ కాళ్లు కడిగి ఆశీర్వాచనం పొందారు.అనంతరం శాలువా బొకెలతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంల ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు ఎపి మల్లయ్య,మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యాయులు రఘునందను,కృష్ణయ్య,బాలబ్రహ్మ,అనంత రెడ్డి,తిరుపతయ్య,బాలరాజు,రఘు,రాములు,విద్యార్థులు, కె.చంద్రశేఖర్,ఎం.శ్రీనివాస్ రెడ్డి,సి.జంగయ్య,అంజన్ రెడ్డి,డి.శంకర్,కె.శేఖర్,వెంకటేష్,బి.పాండు,జైపాల్,భాస్కర్ రెడ్డి,రమేష్,బాస్కరా చారి,భద్రప్ప,చంద్రమౌళి, కిషన్,తిరుపతి రెడ్డి,విద్యార్థినిలు,మీనాక్షీ,పుష్పాలత, వరలక్ష్మి,అరుంధతి, చంద్రకళ,అరుణ,లక్ష్మితో పాటు విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు సౌకర్యాలు కల్పించాలి


ఈఓ నాగేశ్వరరావును సన్మానిస్తున్న లింగంయాదవ్

**ఘట్‌కేసర్, జనవరి 8, ప్రభాతవార్త:** ఆలయానికి వచ్చే భక్తులకు అవసరమైన సదుపాయాలను మరింతగా పెంచాలని ఘట్‌కేసర్ మండల గౌరెల కాపరుల సంఘం అధ్యక్షులు చింతపంటి లింగంయాదవ్ కోరారు. ఈమేరకు ఆదివారం హనుమకొండ జిల్లా ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వరరావును కలిశారు. ఈసందర్భంగా లింగంయాదవ్ దేవస్థానం ఆవరణలో భక్తుల ఇబ్బందులు, సౌకర్యాలపై ఈవోతో చర్చించారు. తెలంగాణ ఈవోల సంఘం ప్రధానకార్యదర్శిగా నాగేశ్వరరావు ఎన్నిక కావడం పట్ల లింగంయాదవ్ ఈవోను శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.నాయకులు కొత్త బాలుయాదవ్, ఎన్. జగదీష్‌యాదవ్, ఎస్.రవిగౌడ్, వి.రమేశ్‌నాయుడు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే..అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పిస్తాం

**-మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్, డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి**

**వికారాబాద్, జనవరి 08, ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పిస్తామని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్, డీసీసీ అధ్యక్షులు టి.రామ్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ నివాసంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భూమి హక్కు కలిగిన రైతులతో పాటు కౌలు రైతులకు ఎకరాలకు 15 వేలు రైతుబంధు అందజేస్తామని అన్నారు. వికారాబాద్ జిల్లా ం కాంగ్రెస్ హయాంలో అన్ని రంగాలలో అభివృద్ధి ప ంలు చేపట్టగా ప్రస్తుతం అధోగతి పాలు చేశారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ పోరాట ఫలితంగానే వికారాబాద్ జిల్లా జోగులాంబ జోన్ ంండి చార్మినార్ జో ంలోకి మార్చారన్నారు. భూమిలేని నిరుపేదలకు 12 వేల చొప్పున అందిస్తామని వెల్లడించారు. జిల్లాకు సాగునీటి కోసం పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్టుల ం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువస్తే దాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం రద్దుచేసిందని విమర్శించారు. పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు ంండి వికారాబాద్ జిల్లాకు సాగు నీటి సౌకర్యం కల్పిస్తామన్న టీఆర్ఎస్ ప్రభుత్వం నేటికి పనులు ముందుకు సాగడం లేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వలన తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని ధ్వజమెత్తారు. ఈ ప్రాజెక్టు ం వారి కమిషన్ కోసమే చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేష్లన్ల వేయడమే తప్ప ఉద్యోగాలు భర్తీ చేయడం లేదని మండిపడ్డారు. నిరంకుశ పాలనకు స్వస్తి చెప్పేందుకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేసేందుకు ఈ నెల 26 నుంచి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే..హాత్ జోడో..అభియాన్ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు రఘువీరారెడ్డి, ధారాసింగ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రమేశ్‌మహరాజ్, పూడూరు పీఏసీఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, బంట్వారం జడ్పీటీసీ సంతోష, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శోభారాణి మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ, వికారాబాద్, బంట్వారం మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, పోచారం వెంకటేశం, నాయకులు రఘుపతి రెడ్డి పాల్గొన్నారు.


అంగన్‌వాడీ భవనం పక్కన అక్రమంగా నిర్మిస్తున్న ఇల్లు

## అంగన్‌వాడీ భవన అక్రమ కూల్చివేతపై పోలీసులకు ఫిర్యాదు

**కొత్తూర్, జనవరి 8, ప్రభాతవార్త :** కొత్తూర్ మండలంలోని మల్లాపూర్ లోక్యతండలో కేతావత్ గోపాల్ అనే వ్యక్తి అంగన్‌వాడీ కేంద్రం పక్కనే గృహ నిర్మాణాన్ని చేపడుతూ ప్రభుత్వ అంగన్‌వాడీ కేంద్రానికి చెందిన స్థలంలో అక్రమంగా మెట్లను నిర్మించగా గ్రామ పెద్దలు వారించిన కూడా వినకుండా తిరిగి ప్రభుత్వ అంగన్‌వాడీ కేంద్ర భవనాన్ని పాక్షికంగా ధ్వంసం చేయడంతో గ్రామ సర్ప ంచ్ సబావత్ రవినాయక్ కొత్తూర్ పోలీ సులతో పాటు ఎంపీడీవో, ఆర్డీవో,కలెక్టర్లకు ఫిర్యాదు చేశారు. అక్రమంగా అంగన్‌వాడీ స్థలంలో తన స్వగృహానికి సంబంధించిన మెట్లను నిర్మించిన కేతావత్ గోపాల్‌తో గ్రామపంచాయతీలో మాట్లాడి ప్రభుత ్వ అంగన్‌వాడీ స్థలంలో అక్రమంగా నిర్మించిన మెట్ల నిరా ్మణాన్ని తక్షణమే తొలగించాలని సూచించిన కూడా వినకుండా వాటిని తొలగించకుండానే మళ్లీ ఈనెల 6న న రాత్రి సమయంలో గోపాల్ బలరాం, జయరాం మేస్త్రీలు మహేందర్, రాజు వ్యక్తులతో కలిసి స్థానిక వార్డు మెంటర్ అయిన కేతావత్ చందర్ అండదండలతో అతని సమక్షంలోనే ప్రభుత్వ అంగన్‌వాడీ భవన సజ్జలను తమ సొంత గృహ నిర్మాణానికి అనుకూలంగా ధ్వంసం చేశారు. ఈసమయంలో గ్రామ సర్పంచ్‌లైన తాను ఒక ప్రజాప్రతినిధిగా అక్కడకు వెళ్లి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిం చడమే కాకుండా అంగన్‌వాడీ కేంద్రాన్ని కూడా ఎందుకలా ధ్వంసం చేస్తున్నారని ప్రశ్నించగా తనని నానా దురా ్భషలాడడని బాధ్యత రహితంగా మాట్లాడడని, కాబట్టి కేతావత్ గోపాల్‌పై తగు విధమైన చట్టపరమైన చర్యలు తీసుకుని ప్రభుత్వ స ్థలాలను భవనాలను కాపాడాలని తన ఫిర్యాదులో తెలిపారు.

## ఆత్మరక్షణకు కరాటే విద్యను నేర్చుకోవాలి

**చైర్మన్ చంద్రారెడ్డి**


గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన చంద్రారెడ్డి

**నాగారం జనవరి8,ప్రభాతవార్త :** ఆత్మరక్షణ కొరకు కరాటే విద్యను నేర్చుకోవాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో టైగర్ క్లబ్ టైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో కలర్ బెల్ట్ ఛాంపియన్ టెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చైర్మన్ చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ..చిన్నారులకు విద్యతో పాటు కరాటే విద్యను నేర్పడం ఎంతో సంతోషకరమన్నారు.ఈ కరాటే కలర్ టెస్ట్ ఛాంపియన్ ప్రోగ్రాంలో 130మంది బాలబాలికలు పాల్గొని వారి ప్రతిభను ప్రదర్శించారు.టెస్ట్ ఛాంపియన్‌లో గెలుపొందిన వారికి చైర్మన్ చంద్రారెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో అన్నం రాజు,శ్రీనివాస్ ,శివకుమార్,వెంకటేశ్వరరావు, విజయ్,భాస్కర్,సంతోష్ కుమార్,మధు,గోపి,రాకేష్ పాల్గొన్నారు.

## సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడుటకు ముగ్గుల పోటీలు

**చైర్మన్ చంద్రారెడ్డి చేతుల మీదగా బహుమతులు**


విజేతలకు బహుమతులు అందజేస్తున్న చైర్మన్,తదితరులు

**నాగారం జనవరి8,ప్రభాతవార్త :** తెలుగు సాంస్కృతిక సాంప్రదాయాలను కాపాడుటకై ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు.మున్సిపల్ పరిధిలోని 17వ.వార్డు సత్యానారాయణ కాలనీలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. వార్డు పరిధిలోని వివిధ కాలనీ మహిళలు సుమారు 60మంది ముగ్గల పోటిల్లో పాల్గొని తమ సత్తా చాటారు.ఈ ముగ్గుల పోటిల్లో పాల్గొన్న మహిళలకు మొదటి,రెండవ,మూడవ బహుమతులను చైర్మన్ చంద్రారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కాలనీ అధ్యక్షుడు రఘు,ప్రసాద్,యువ నాయకుడు కౌకుంట్ల రాహుల్ రెడ్డి పాల్గొన్నారు.

## అంబేద్కర్‌తోనే రాజకీయ, సామాజిక ఎదుగుదల

**ఆలయ చైర్మన్ రాజేశ్, పిబిఐ సమన్వయకర్త అరుణ్‌కుమార్**

**ఘట్‌కేసర్, జనవరి 8, ప్రభాతవార్త:** అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం పుణ్యఫలంతోనే అన్ని వర్గాల నేతలు పదవులు పొంది అభివృద్ధి చెందుతున్నారని యంనంపేట్ శ్రీరంగనాధ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ పోలగోని రాజేశ్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ అంబేద్కర్ ఆలోచనా విధానాలను ప్రజలలోకి తీసుకువెళ్లేందుకు 91వ వారం నిత్యపూ లమాల కార్యక్రమం నిర్వహించారు. మేడ్చల్ జిల్లా పిబిఐ సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాజేశ్‌తో పాటు ఆలయ డైరెక్టర్ సగ్గు రవీందర్, డైరెక్టర్ నిర్మల భర్త నల్లరాళ్ల చంద్రారెడ్డిలు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు.



నిధుల మంజూరు పత్రాన్ని అందిస్తున్న మంత్రి హరీష్‌రావు

## నిధుల మంజూరు పత్రం అందజేత

**చిన్నకోడూరు, జనవరి 8, ప్రభాతవార్త :** చిన్నకోడూరు గ్రామాభివృద్ధికి మంత్రి హరీష్‌రావు కృషిచేస్తున్నారని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కాముని ఉమేష్‌చంద్ర, ఎంపిటిసి ఫోరం మండల అధ్యక్షుడు ఇట్టబోయిన శ్రీనివాస్ అన్నారు. చిన్నకోడూరులో మురికి కాల్వల నిర్మాణానికి రూ. 20 లక్షల మంజూరు చేస్తూ మంత్రి హరీష్‌రావు జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో అదివారం నిధుల మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి మంత్రి హరీష్‌రావు నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మంత్రి హరీష్‌రావు సహకారంతో గ్రామాన్ని ఇప్పటికే అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని మరింత అభివృద్ధి చేయడానికి కృషిచేయడం జరుగుతుందన్నారు. నిధులు మంజూరు చేసిన మంత్రి హరీష్‌రావుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తడకమడ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల కల నెరవేర్చిన ఎమ్మెల్యే



భూమి కేటాయింపు పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**మిరుదొడ్డి, జనవరి 8, ప్రభాతవార్త:** దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన డాక్టర్ బి.అర్.అంబ్కేర్ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని కొద్దిరోజులు క్రితం దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావును కలిసిన విషయం తెలిసిందే!. దీంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు అంబేద్కర్ భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించేలా చర్యలు తీసుకుంటానని ఇచ్చిన హామీ మేరకు అదివారం భవన నిర్మాణానికి స్థలం కేటాయిస్తూ రిజిస్ట్రేషన్ ఒరిజినల్ ఉత్తర్వుల కాపీని సంఘం సభ్యులకు అందజేశారు. దీంతో అంబేద్కర్ సంఘం సభ్యులు ఎమ్మెల్యే రఘునందన్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దేవరాజు, నాయకులు మద్దెల రోశయ్య, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మద్దెల రాజేశం, మంకయ్య, మల్లేశం, మహేందర్, నక్క రాములు, అస్క స్వామి పాల్గొన్నారు.

## సికింద్లాపూర్ దేవాలయానికి భక్తుల తాకిడి



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**శివ్వంపేట, జనవరి 8 ప్రభాతవార్త:** ఉమ్మడి మెదక్ జిల్లాలోనే ప్రసిద్ధ పుణ్య క్షేత్రంగా పేరుగాంచిన శివ్వంపేట మండల పరిధిలోని సికింద్లాపూర్ శివారులో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయానికి భక్తుల తాకిడి పెరిగింది. ఆదివారం ఎమ్మెల్సీ దండెపు విఠల్ సోదరుడు కుటుంబ సమేతంగా హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు ధనుంజయ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. అదేవిధంగా రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల మహిపాల్‌రెడ్డి కూడా సతీసమేతంగా పాల్గొని పూజలు నిర్వహించారు. ప్రతి ఆదివారం వివిధ జిల్లాల నుండి పెద్దఎత్తున భక్తులు హాజరవుతూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుంటారు. స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటే కోరికలు తీరుతాయని ఇక్కడి ప్రతీతి. ప్రతి సంవ్సరం విధంగానే ఈ సంవత్సరం కూడా జాతర బ్రహ్మోత్సవాలు కూడా మొదలయ్యాయి. దేవస్థానం పాలకమండలి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కార్య నిర్వహణాధికారి శశిధర్, ప్రధాన అర్చకులు ధనుంజయ శర్మలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**శివ్వంపేట, జనవరి8 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం దొంతి గ్రామానికి చెందిన మృతుని కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసి 14 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. దొంతి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త చిల్కముక్కు యాదగిరి శనివారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో చనిపోయిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు వై. రమణాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి తదతరులు కలిసి మృతుని ఇంటికి వెళ్లి మేమున్నామంటూ ధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా వారందరూ కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. అధైర్య పడ వద్దని, ప్రభుత్వం నుండి ఆదుకునే విధంగా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచి ఫణిశశాంక్‌శర్మ, మండల కోఆప్షన్ సభ్యులు లాయక్, శభాష్‌పల్లి సర్పంచి పార్వతి సత్యం, ఎంపీటీసీ సభ్యులు కోదాస్ కుమార్, ఆకుల ఇందిరా శ్రీనివాస్, ఉప సర్పంచులు సత్యనారాయణ, సాయినాథ్, మండల పార్టీ ప్రచార కార్యదర్శి బొద్దుల భిక్షపతి ఉన్నారు.

## జెసిబిని ప్రారంభించిన ఎమ్మెల్యే

### -నల్లపోచమ్మకు ప్రత్యేక పూజలు

**మనూర్, జనవరి 8 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోరంగ గ్రామంలో కొలువుండి భక్తులచే నిత్య పూజలందుకుంటున్న నల్లపోచమ్మ ఆలయాన్ని ఆదివారం నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలో అర్చకులు మంత్రాలు వల్లిస్తుండగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా మండలంలోని మాయికోడ్ గ్రామానికి కర్ణం కృష్ణ కొత్తగా కొనుగోలు చేసిన జెసిబిని ఎమ్మెల్యే పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు, బిఆర్ఎస్ యువ నాయకులు రోషన్‌రెడ్డి, ఎంపిపి అధ్యక్షులు కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విఠల్‌రావు, మాయికోడ్ సర్పంచ్ సుధాకర్, నాయకులు అనిల్‌కుమార్, చంద్రకాంత్, గుండన్న తదితరులు పాల్గొన్నారు.



బోరంచలో జేసిబిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి దృశ్యం

# అవార్డులు ప్రభావితం చేస్తాయి

### బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాక్రిష్ణ

**హుస్నాబాద్, జనవరి 8,ప్రభాతవార్త**

సామాజిక సేవలను గుర్తించి అందించే అవార్డులు వ్యక్తిని ప్రభావితం చేసి బాధ్యతను మరింత పెంచు తాయని బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాక్రిష్ణ వ్యాఖ్యానించారు. ఆది వారం హుస్నాబాద్ పట్టణంలోని రాజరాజేశ్వర గార్డెన్‌లో నిర్వహించిన ఇటీవల దేశరాజధాని న్యూఢిల్లీలో స్వీకరించిన పలువురు అవార్డు గ్రహీత లకు ఆదివారం పట్టణంలో రాష్ట్రకమిటీ సభ్యులు ముక్కెర సంపత్‌కుమార్ నేతృత్వంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యఅతిథి నల్ల రాధాక్రిష్ణ మాట్లాడుతూ మహనీ యుల ఆశయ సాధన కోసం కుల మతాలకతీతంగా సామాజిక సేవ చేయాలని పిలుపునిచ్చారు. కులాల అసమానతల వల్ల దేశం పురోభివృద్ధికి కుంటు పడుతూ వెనకబడిపోతుందని ఆవేదన చెందారు. బహుజన సాహిత్యం అకాడడమి ద్వార అంబేద్కర్, పూలే,వివేకానంద,గాంధీజి వంటి వారి ఆశయాలను ముందుకు తీసకువెళ్ళడ ం జరుగుతుందన్నారు,ఇదే కార్యక్రమానికి హాజరైన సిద్దిపేట అడిషనల్ డిసిపి సందెపోగు మహందర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల కవులు,కళాకారులుసామాజికవేత్తలను



మాట్లాడుతున్న రాధాక్రిష్ణ

ప్రజాప్రతినిధులను గుర్తించి జాతీయ స్థాయిలో అవార్డులు ప్రదానం చేయడం అభినందనీయమని ఆహ్వానించతగ్గదని మహేందర్ అన్నారు. సినీ రచయిత మిట్టపల్లి సురేందర్ మాట్లాడుతూ ప్రసం శలు మనిషిలో సేవాభావనను పెంపొదిస్తాయని అన్నారు. ముక్కెర సంపత్ తరపున 25 మందికి జాతీయ అవార్డులు ప్రదానం చేయడం గొప్ప విజ యమని కొనియాడారు. కార్యక్రమంలో సిఐ ఎర్రల కిరణ్, ఎస్ఐ సజ్జనపు శ్రీధర్, అవార్డుగ్రహీతలు రాగి కవిత, యామ రాజు, తాడూరి సురేష్, వెల్డి శోభారాణి,దాసరి క్రిష్ణ, యామ రాము, కొడిముంజ బాలరాజు,వేల్పుల సంపత్, బండ జగదీష్, వంగ గీతారెడ్డి, కర్రోళ్ళ నవజీవన్, పచ్చిమట్ల స్వామిగౌడ్, అందెల హరీష్‌యాదవ్ పాల్గొన్నారు.



అల్లాదుర్గంలో భవనిమాత ఆలయాన్ని సందర్శించిన సంగ్రామ్ మహరాజ్

## బంజారా కుంభమేళాను విజయవంతం చేయండి

### అఖిల భారతీయ సాధుసంత్ ప్రతినిధి సంగ్రామ్ మహారాజ్

అల్లాదుర్గం, జనవరి 8, ప్రభాతవార్త: ఆదివారం మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం ఐబి గిరిజన తండాలో బంజార సమాజ్ కుంభమేళా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల పరిధిలోని 10 కి పైగా తండాల ప్రజలు కుటుంబాలు పాల్గొన్నాయి. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సంగ్రామ్ మహారాజన, ఇరక్‌పల్లి దేవిదాస్ మహరాజ్‌లు, హాజరై భోగ్ భండార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ నుండి 30వ తేదీ వరకు జలగావ్ జిల్లా మహారాష్ట్రలో జరిగే కుంభమేళకు ప్రతి తండా నుండి అధిక సంఖ్యలో బంజరాలు తరలి రావాలని వారు గిరిజనులకు పిలుపునివ్వడం జరిగింది. భారతదేశం విశ్వగురువుగా ప్రపంచానికి జ్ఞాన జ్యోతిని అందించిన దేశం మన భారతదేశం అని ఈ దేశంలో ఉన్న సాంస్కృతి సాంప్రదాయాలను కొన్ని విచ్ఛిన్నకర శక్తులు హిందుత్వానికి దూరం చేసే ప్రయాత్నం చేస్తు న్నారని, వారిని సమర్థవంగా ఎదుర్కొంటూ మన సంస్కతి, సాంపద్రా యాలను అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రానా ప్రతాప్ సింగ్, సేవాలల్ మహారాజ్, రామరావ్ మహారాజ్, లా ధర్మాన్ని రక్షిస్తూ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. బంజారా ఆడపిల్లలు తమ వేషాధారణను అలంకరించి నృత్యాలు చేసి బంజారాలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమం లో దేవిదాస్ మహారాజ్, మెదక్ జిల్లా బంజారా కుంభమేళా కన్వీనర్ రాజు నాయక్, స్థానిక సర్పంచ్‌లు, సోని శివరాం, ఐబి తండా సర్పంచ్ రంజిత్, సుభాష్, రాములు, వివిధ తాండా పూజారులు, నాయక్, కారోభారీలు, రాములు తదితరులు పాల్గొన్నారు. గిరిజన జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్, గొల్ల కుంట, ఐబి తాండాల సర్పంచ్‌లు, సోనిశివరాం, సుభాష్, రంజిత్ నాయక్, మోహన్ రాథోడ్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డైరీ ఆవిష్కరణకు సూర్యపేటకు బయలుదేరిన ఉద్యోగ సంఘాల నాయకులు



డైరీ ఆవిష్కరణకు బయలుదేరి వెళ్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

**రామాయంపేట, జనవరి 8, ప్రభాతవార్త:** ఆదివారం నాడు టిఆర్‌వికెఎస్ డైరీ 2023 కార్యక్రమానికి సూర్యాపేటకు రామాయంపేటకు చెందిన ఉద్యోగ సంఘాల నాయకులు బస్సులో బయలుదేరి పెద్ద ఎత్తున వెళ్లారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డివిజన్ టిఆర్‌వికెఎస్ అధ్యక్షులు చేపూరి రాములు, సెక్రెటరీ వెంకటేష్, గౌరవ అధ్యక్షులు పంబల్ల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్, కుమార స్వామి, ఆర్గనైజింగ్ సెక్రటర గుండ స్వామి, కెంపెనీ అసిస్టెంట్ సెక్రెటరీ అక్కల బాలయ్య, రీజినల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కిషన్, టంకరి మధు, డివిజన్ యూనియన్ సభ్యులు దేవుని శ్రీశైలం, సురేందర్ యాదవ్, రాజేందర్ రాజు, పరిసయ్య, గుండ్ల రాజు, చంద్రం, బాలు, అక్క బాబు తదితరులు డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్లారు.

## నైపుణ్యాలను వెలికి తీసేందుకే టోర్నమెంట్

**మేడ్చల్, జనవరి 8. ప్రభాతవార్త :** యువతలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు టోర్మమెంట్‌లు ఎంతో దోహదపడుతాయని గుండ్లపోచంపల్లి వార్డు కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్ అన్నాడు. గుండ్లపోచంపల్లిలో ఆదివారం రాయల్‌కప్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని స్థానిక కుమార్ వేలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో 12 జట్లు పాల్గొనగా అందులో విజేతగా ఎమర్జింగ్ లెవన్ జట్టులు గెలు పొందగా, రన్నగా యునైటెడ్ లెవన్ జట్టు నిలించింది. గెలుపొందిన వారికి కౌన్సిలర్ విజేత కప్‌ను అందజేశాడు.

## వడ్డెర సంఘం అధ్యక్షుడిగా హరికిషన్ ఎన్నిక

**రామాయంపేట, జనవరి 8, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా రామాయంపేట వంజరి సంఘం ఎన్నికలు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నవరాత్రి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 2023-24 సంత్సరానికి అధ్యక్షులుగా కాలేరు హరికిషన్, ప్రధాన కార్యదర్శిగా నవాత్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా సరిదే రాజు, నవాత్ ప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా కాలేరు సంపత్‌కుమార్, సాంగనీ సంతోష్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా పటేరి రవీందర్, నవాత్ నగేశ్వర్, జుంగే సత్యనారాయణ, నవాత్ ప్రభాకర్, పీబీ శ్రీశైలం, అముద సత్యనారాయణ, సంగని సుధాకర్, పటేరి రాము, నవాత్ నవీన్ లు ఎన్నికయ్యారు.



వడ్డేర సంఘం నాయకులను సన్మానిస్తున్న దృశ్యం



మున్నూరు కాపు సంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికైన దృశ్యం

## మున్నూరు కాపు సంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 8, ప్రభాతవార్త:**

మున్నూరు కాపు సంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నిక రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గాలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించం జరిగింది. సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా నాయక్ వాడి యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా ఆకుల పవన్ కుమార్‌లను ఎన్నుకోవడం జరిగింది. జిల్లా మహిళా కమిటీ అధ్యక్షురాలుగా శివంగుల సువర్ణఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి సీతారం, లీలావతినర్సింలులను ఎన్నుకోవడం జరిగింది. జిల్లా యువత అధ్య క్షులుగా మున్నూరు విష్ణు, సంగారెడ్డి మూడో వార్డు కౌన్సిలర్ ప్రధాన కార్యదర్శి మున్నూరు శ్రీకాంత్ లను నియమించడం జరిగింది. సంగారెడ్డి పట్టణ అధ్యక్షులుగా సీతారం, నరసింహులు, గౌరవ ప్రధానకార్యదర్శులుగా టేకుల నాగరాజులను నియమించడం జరిగిందన్నారు. సంగారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులుగా గన్నారం ప్రశాంత్ కుమార్, కో-ఆర్డినేషన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఎస్ఐ



ఎస్ఐ లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న ఫ్రెండ్స్ ఆటోయూనియన్ నాయకులు

**హత్నూర, జనవరి 8, ప్రభాతవార్త:** డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు ప్రమాధాల నివారణ సహకరించాలని ఎస్ఐ లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ ఫ్రెండ్స్ ఆటో యూనియన్ వార్షిక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హత్నూర ఎస్ఐ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ డ్రైవర్‌పై గురుతర బాధ్యత ఉందని గుర్తించాలన్నారు. ఒక్క డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల కొన్ని కుటుంబాలు, ఇబ్బందులు పాలవుతారని అన్నారు. నిభంధనలు పాటించడంతో పాటు, అన్ని ధృవ పత్రాలు, ప్రయాణ సమయంలో దగ్గర ఉంచుకోవాల న్నారు. కుటుంబ సభ్య పోషణ బాధ్యత తమపైనే ఉందని విషయాన్ని డ్రైవర్లు విస్మరించకూడదని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఆటో యూనియన్ అధ్యక్షులు అన్వర్, నాయకులు నర్సింహారెడ్డి, లక్ష్మారెడ్డి, ఖాజ, గౌసొద్దిన్, ఆటో యూనియన్ నాయకులు, ఎస్ఐ లక్ష్మారెడ్డి ని శాలువకప్పి ఘనంగా సన్మానించడం జరిగింది.

## చిత్తారమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ



చిత్తారమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**రామాయంపేట, జనవరి 8, ప్రభాతవార్త:** రామాయంపేట పట్టణంలోని శ్రీ చిత్తారమ్మ దేవాలయం 13వ వార్షికోత్సవ వేడుకలను ఈ నెల తేదీ 20 నుండి 23 తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని సగర సంగం నాయకులు ఆదివారం తెలిపారు. ఈమేరకు దేవాలయంలో జాతరకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ 13వ సంవ త్సరాలుగా ఈ వార్షికోత్సవ జాతర ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వ హించడం జరుగుతుందని వారు తెలిపారు. భగీరథ వంశస్థులమైన మేము శ్రీరాముని వారసులంఐ చిత్తారమ్మ జాతర ఉత్సవాలను ఎంతో నియమ నిష్ఠలతో చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ ఉత్సవాల్లో ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీ చిత్తారమ్మ నాయకులు కోరారు.

## మారుతున్న కాలానికనుగుణంగా విద్యాబోధన చేయాలి

### హైకోర్టు న్యాయమూర్తి వేణుగోపాల్

**మేడ్చల్, జనవరి 8. ప్రభాతవార్త :** మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యాబోధనచేస్తూ ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దడంలో పాఠశాలలు ప్రత్యేక చొరవ చూపాల్సి న అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ఈ వివేణుగోపాల్ అన్నారు. గుండ్లపో చంపల్లి మున్సిపాలిటిలో గల డీఆర్ఎస్ ఇం టర్నేషల్ పాఠశాల 20 వ వార్షికోత్సవ సందర్భంగా ఆమేయపేరుతో తల్లులను స్మరిస్తూ ఆదివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన న్యాయమూర్తి మాట్లాడుతూ నేటి సమా జంలో విద్యార్థులకు భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను ప్రత్యేకంగా బోధిం చాల్సి న అవసరం పాఠశాలలపైన ఉందని, దానితో పాటే మానవతా విలువ లను పెంచే విద్యాబోధన చేయా లని సూచించారు. నేడు తల్లిదండ్రుల పట్ల పిల్లల్లో ప్రేమ అనుబం దాన్ని పెంచేందుకు చొరవ తీసుకోవాలని, తల్లి తన పిల్లలను కడుపులో మోసి, కని పెంచి ఎన్నో విషయాల్లో వెన్నంటి ఉంటుం దని, ఎలాంటి ఆత్మీయురాలిగా ఉండే తల్లి పట్ల పిల్లలు తమ ప్రేమాభిమానాలు జీవింతాంతం చూపాలని సూచించారు. అదే విదంగా సమాజంలో సమానత్వం, స్వేచ్ఛ విషయాలను తెలుసుకుని దోపిడికి వ్యతిరేకంగా పొరుదు కృషి చేసేందుకు పౌర హక్కులను తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌కంటాక్స్ చీఫ్ కమిషనర్ శశి అగర్వాల్, కాశ్మీర్ ఫైల్స్ సిని నిర్మాణ అభిషేక్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న మహేష్‌గుప్త

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

**శివ్వంపేట, జనవరి8 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన బాధిత కుటుంబంతో పాటు మండల పరిధిలోని పెద్దగొట్టిముక్కుల గ్రామానికి చెందిన ఐదుగురు బాధిత కుటుంబాలకు స్థానిక జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త ఆదివారం గ్రామాలకు వెళ్లి వారిని పరామర్శిస్తూ 30 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. శివ్వంపేటకు చెందిన మంగలి సర్ధన రాములు అనారోగ్యంతో చనిపోయిన విషయంతెలుసుకున్న మహేష్ గుప్త రూ. 5 వేల సహాయం అందించారు. అదేవిధంగా పెద్దగొట్టిముక్కుల గ్రామానికి చెంది ఆర్మీ జవాన్ మధుసూదన్‌రెడ్డి భార్య హరితారెడ్డి బ్రెయిన్ ట్యూమర్‌తో మృతిచెందడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను మహేష్ గుప్త పరామర్శించారు. మహమ్మద్ సర్థార్ మరణించడంతో ఆ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా తాటి కృష్ణ కుటుంబానికి 5 వేల రూపాలయ ఆర్థిక సహాయం అందజేశారు. వడ్ల యాదగిరి ప్రమాదవశాత్తు చనిపోయాడని తెలుసుకున్న మహేష్‌గుప్త అతని భార్య లావణ్యకు 5 వేల రూపాలయ సహాయం అందజేశారు. గంగర్‌గాని కిష్టయ్య మరణించడంతో అతని కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శ్రీనివాస్‌గౌడ్, చంద్రకళ శ్రీశైలంయాదవ్, ఉప సర్పంచి ఎం. నవీన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మహేష్‌గౌడ్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## అందరూ సుఖసంతోషాలతో ఉండాలి : కార్పొరేటర్



మల్లికార్జునస్వామిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్న పుష్పగేష్

**సదాశివపేట, జనవరి 8, ప్రభాతవార్త:** సదాశివపేట మండలం పెద్దా పూర్ గ్రామంలో ఆదివారం జరిగిన మల్లికార్జునస్వామి జాతర కార్యక్రమం లో 112వ డివిజన్ రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ దంపతులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ పెద్దలువారికి పూలమాల. శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగా అంగరంగ వైభవంగా జరిగే మల్లన్న స్వామి జాతరను ప్రతి గ్రామాల నుండి తరలివచ్చి విజయవంతంగా జాతరను నిర్వహిస్తారని ఇకముందు మల్లికార్జునస్వామి ఆశీస్సులు అందరు సుఖసంతో షాలతో ఉండాలని భగ వంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం మాజీ డైరెక్టర్ పెద్దగొల్ల నగేష్, కురుమ టిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ సదాశివపేట మండల అధ్యక్షులు రవికుమార్, కురుమ మల్లేశం, కురుమ రమేష్, కురుమ సోదరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న యువకులు

**తొగుట, జనవరి 8, ప్రభాతవార్త :** దుబ్బాక నియోజకవర్గంలో ఈనెల 23 నుంచి పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని పెద్దమాసాన్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎల్లారెడ్డిపేట, బండారుపల్లి గ్రామా లకు చెందిన వివిధ పార్టీలకు చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చు కోగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే ముఖ్యమన్నారు. పార్టీ కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన ముం దుంటానని తెలిపారు. ఈనెల 23న మండల పరిధిలోని పెద్దమాసాన్‌పల్లి ఎల్లమ్మ అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గడప గడపకు పాతయాత్ర చేపడుతామన్నారు. పాదయాత్ర పూర్తి అయ్యే వరకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గాంధారి లతనరేందర్‌రెడ్డి, అక్కం స్వామి, రేపాక తిరుపతి, మహిపాల్‌రెడ్డి, కొంగరి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## నాగమ్మ కుటుంబ సభ్యులకు పరామర్శ

**గుమ్మడిదల, జనవరి 8, ప్రభాతవార్త:** దోమడుగు గ్రామానికి చెందిన చెవిటి నాగమ్మ అనారోగ్యంతో మృతి చెందగా సర్పంచ్ అభిశెట్టి రాజశేఖర్, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి వారి మృతికి సంతాపం తెలియజేస్తూ రూ. 10 వేల ఆర్థిక సహాయం సర్పంచ్ అభిశెట్టి శేఖర్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కె మురళి చేతులమీదుగా వారి కుమారుడు చెవివి నర్సింహాకు అందజేయడం జరిగింది. వారి వెంట గ్రామ పంచయాతీ పాలకవర్గ సభ్యులు రాజు, బిఆర్ఎస్ నాయకులు శేఖర్, శ్రీనివాస్, రాజు, శ్రీనివాస్‌రెడ్డి, చెవిటి పెంటయ్య, చెవిటి శ్రీశైలం, యాదగిరి, చెన్నయ్య తదితరులు ఉన్నారు.

## క్రిస్టియన్ల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, జనవరి 8, ప్రభాతవార్త:**

నియోజకవర్గంలోని అన్నా వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పనిచేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయులు గూడెం మధుసూదన్‌రెడ్డి అన్నారు. తెల్లాపూర్ పరిధిలోని న్యూలైట్ చర్చి అభివృద్ధి కోసం ఎమ్మెల్యే జీఎంఆర్ అందించిన 15 లక్షల రూపాలయల విరాళాన్ని ఆదివారం స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో చర్చి ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**మల్లన్న జాతరలో పాల్గొన్న గూడెం మధుసూదన్‌రెడ్డి**

తెల్లాపూర్‌లో నిర్వహిస్తున్న మల్లికార్జున స్వామి జాతర మహోత్సవంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రనాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాధవానందస్వామి ఆశీర్వాదాలు

**గుమ్మడిదల, జనవరి 8, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం అనం తరం గ్రామంలో నిర్వహిస్తున్న మాధవనంద సరస్వతి స్వామి యశస్సు కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దీప, ఉప సర్పంచ్ స్వరూపలక్ష్మణ్, గుమ్మడిదల సర్పంచ్ నరసింహారెడ్డి, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు గ్యారాల మల్లేష్, గోపాల్, పెద్దలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయి : మంత్రి తలసాని


మారేడ్‌పల్లిలో కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేస్తున్న మంత్రి తలసాని తదితరులు

అడ్డగుట్ట, జనవరి 8 ప్రభాతవార్త: తెలంగాణలో ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని రాష్ట్ర పశుసంవర్థక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆదివారం మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో సనత్ నగర్ నియోజకవర్గానికి చెందిన 46 మంది లబ్దిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మీ షాదీముబారక్ చెక్కులను తలసాని చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితన తరువాత తెలంగాణలో కనీ,వినీ ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు జరగడంతో పాటు పేద ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వేగవంతంగా అమలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు కురుమ హేమలత, మహేశ్వరీ, మాజీ కార్పోరేటర్లు ఆకులరూప హరిక్రిష్ణ, అరుణ శ్రీనివాస్ గౌడ్, శేషుకుమారి పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ అభివృద్ధికి నిరంతరం కృషి : ఎమ్మెల్యే సాయన్న


రసూల్‌పురాలో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న తదితరులు

కంటోన్మెంట్, జనవరి 8 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తు న్నామని ఎమ్మెల్యే జి.సాయన్న తెలి పారు. ఆదివారం 2వ వార్డు రసూ ల్పురా 105 గల్లీలో రూ.17 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీరోడ్డు నిర్మాణం పనులను ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీ, మంచి నీరు వంటి సమస్యలు మెరుగుపర్చ డంతో పాటు కమ్యూనిటీ హాళ్లు, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించిన ఘనత తమకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మారె ్కట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు నివేదిత, దేవులపల్లి శ్రీను, నర్సింహ్మ,కుమార్ ముదిరాజ్, అంజనేయులు, సదానంద్ గౌడ్ పాల్గొన్నారు.

## ఎస్ఆర్ నాయక్‌నగర్‌లో మహిళలకు ముగ్గుల పోటీలు


విజేతలకు బహుమతులు అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి

జీడిమెట్ల, జనవరి 8 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధి ఎస్ఆర్ నాయక్‌నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీకి మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై పోటీలను ప్రారంభిం చారు. ఈ ముగ్గుల పోటీలో సుమారు 60మంది మహిళలు పాల్గొని వివిధ రకాల ముగ్గులు వేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన మొదటి విజేత శిరీషకు రూ.3000 విలువగల డిన్నర్‌సెట్,ద్వితీయ విజేత జ్యోతికి రూ.2000విలువ గల హాట్‌బాక్స్,తృతీయ విజేత దేదీప్యకు రూ.1000విలువగల కిచెన్‌సెట్‌ను బహుమతులుగా అందజేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరికి కన్సోలేషన్ బహుమతులను మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, అధ్యక్షుడు శ్రీనివాస్, బిఆర్ఎస్ కాలనీ అధ్యక్షుడు రాజగోపాల్‌రెడ్డి, కోశాధికారి అజయ్, మురళిధర్‌రెడ్డి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, అమర్‌నాథ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాగశిరోమణి, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

## రాజకీయాలు సేవా దృక్పథంతో ఉండాలి


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్ యాదవ్, పాండు యాదవ్, మహేష్‌యాదవ్ తదితరులు

హైదరాబాద్, జనవరి 8,ప్రభాతవార్త: వివిధ సామాజిక సేవా కార్యక్రమాలతో ముందుంటున్న యాదవ్స్ సేవా సంఘం 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించింది. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన ఈకార్యక్రమానికి మాజీ గ్రంథాలయ చైర్మన్ బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ ముఖ్యఅతిధిగా హాజరై ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులుగా రాజకీయాలు చేయాలి గాని అవి సేవా దృక్పథంతో ఉండాలన్నారు. ప్రతివ్యక్తి తానుపుట్టిన కులం కోసం తాను సంపాదించిన దాంట్లో చేతనైనంత సాయం చేయాలన్నారు. అలాగే వెనకబడిన విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. తమతండ్రిపేరుపై ఏర్పాటు చేసిన ఫౌండేషన్ ద్వారా 580మంది పేద విద్యార్థులు ఉచిత విద్య అందిస్తున్నామన్నారు. అధ్యక్షుడు పాండు మాట్లాడుతూ మునుగోడు ఎన్నికల ముందు ప్రభుత్వం ఇస్తామన్న 1.50లక్షలను వెంటనే గొల్లకురుమల ఖాతాలో వేయాలన్నారు. అలాగే దొడ్డి కొమరయ్య సంస్మరణసభ అధికారికంగా నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో వ్యవస్థాపకులు అల్లాడి శరత్‌యాదవ్, సలహాదారు గంగాధర్, తోకల మహేష్‌యాదివ్, శివకుమార్, రాములు, శ్రీకాంత్, రాజ్యలక్ష్మీ, జయలక్ష్మీ, సునీత, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతినగర్‌లో ఉచిత వైద్యశిబిరం


ఉచిత వైద్యశిబిరంలో స్థానికులు

నిజాంపేట్, జనవరి 8 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్ 2వ డివిజన్ ధ్యానహిత స్కూల్లో మమతా ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్య శిభిరాన్ని ఆదివారం డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ పేద ప్రజలు ఉచిత వైద్యశిభిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్నివర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య శిభిరాలు దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మమతా ఆసుపత్రి చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ఆనంద్ బాబు, సీనియర్ మేనేజర్ ప్రమోద్‌కుమార్, బెంజిమిన్ పాల్, పవన్‌కుమార్, నాయకులు సాంబశివారెడ్డి, దాసరి చందు, స్థానికులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ పార్టీలో చేరికలు


పార్టీలో చేరినవారితో ఎమ్మెల్యే కెపి వివేకానంద్

పేట్‌బషీరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి టీఎస్ఆర్ గార్డెన్స్‌లో వివిధ ప్రాంతాలకు చెందిన బిజేపి,కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే వివేకానంద్ సమక్షంలో సుమారు 150మంది పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరినవారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపారన్నారు. పార్టీలో చేరిన వారందరు నియోజకవర్గంలోని ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్,జనవరి 8 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారణంగా జన ప్రియ ఫీడర్ పరిధిలో సోమవారం ఉదయం 10 నుంచి 1 గంట వరకు,బిలాల్‌నగర్ ఫీడర్ పరిధిలో 10 నుంచి 12 గంటలు వరకు,జనప్రియ ఎబిసి ఫీడర్ పరిధిలో 2 నుంచి 5 గంటలు వరకు,రంనాస్‌పుర ఫీడర్ పరిధి లో సాయంత్రం 3 నుంచి 5 గంటలు వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు చార్మినార్ సిబిడి ఎడిఇ మహ్మద్ అఫ్జల్ తెలిపారు.కాగా గాజీ మిల్లత్ ఫీడర్ పరిధిలో సోమవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 వరకు,ఫూల్‌బాగ్ ఫీడర్ పరిధిలో 12 నుంచి 2 గంటలు వరకు,జంగమ్మెట్ ఓహెచ్,జంగమ్మెట్ ఎబిసి ఫీడర్ల పరిధులలో మధ్యాహ్నం 3 నుంచి 5 గంటలు వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఫలక్‌నుమా సిబిడి ఎడిఇ మధుసూధన్‌రెడ్డి తెలియజేశారు.

## భారత రాష్ట్ర సమితి బలోపేతానికి నాయకులు, కార్యకకర్తలు అంకితభావంతో పనిచేయాలి

**డిప్యూటీ మేయర్‌శ్రీలత శోభన్‌రెడ్డి**


బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి

తార్నాక, జనవరి 8 ప్రభాతవార్త: భారత రాష్ట్ర సమితీ బలోపేతానికి నాయకులు, కార్యకకర్తలు అంకితభావంతో పనిచేయాలని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. తార్నాక డివిజన్‌లో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు శోభన్‌రెడ్డి ఆద్వర్యంలో తార్నాక డివిజన్‌లో ఘనంగా నిర్వహించి పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆద్వర్యంలో బీఆర్ఎస్ దేశవ్యాప్తంగా ప్రజల్లోకి వెళ్ల బోతుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి దేశంలో కూడా జరుగాలంటే బీఆర్ఎస్ బలపడితేనే సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వర్‌రావుగౌడ్, బందెల స్వామి, వార్డు మెంబర్ యాదగిరి, గుండెల్లి మధు కర్, వంజరి వెంకటేష్, శివ, మధుబాబు, గౌరమ్మ, పలువురు పాల్గొన్నారు.

## ఆరోగ్యాన్ని మించిన ఆస్తి మరొకటి లేదు

**కార్పోరేటర్ మహాలక్ష్మీరామన్‌గౌడ్**


హెల్త్ క్యాంప్‌లో మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యాన్ని మించిన ఆస్తి మరోకటి లేదని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మి రామన్‌గౌడ్ చెప్పారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మనిషి ఆరోగ్యంగా ఉంటే ఏదైన సాధించుకోవచ్చునని, ఈ రంగుల ప్రపంచంలో గౌరవంగా జీవితాన్ని కొనసాగించుకోవచ్చునని చెప్పారు. ఆదివారం హిమాయత్ నగర్‌లో సత్యా కిడ్నీ సెంటర్ ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్‌లో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. రోగుల పట్ల వైద్యులు మానవతా దృక్పథంతో సేవలు అందించాలని ఆమె డాక్టర్లకు, నర్సులకు విజ్ఞప్తి చేశారు. రోగులు డాక్టర్లను నమ్ముకుని ఆసుపత్రికి వస్తుంటారని వారి నమ్మకాన్ని వమ్ముచేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి హెల్త్ క్యాంప్‌లు మరిన్ని నిర్వహించాలని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శివరామ్, సత్యవతి, స్వప్న, ప్రమోద్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మణి, రాఘువ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంఖుస్థాపన


అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన విఫ్ ఎస్.ఎం ప్రభాకర్‌రావు,ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్‌లు

గన్‌ఫౌండ్రి, జనవరి 8 ప్రభాతవార్త: ప్రజా సమ్యసలను పరిష్కరించేందుకు గాను తన నిధులతో లక్షలాది రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని ప్రభుత్వ విఫ్ ఎస్.ఎం.ప్రభాకర్‌రావు అన్నారు.ఆదివారం వీర్‌నగర్ లో నూతనంగా నిర్మాణం చేపడుతున్న కమ్యూనిటి హాల్ నిర్మాణా పనులకు నాంపల్లి నియోజకవర్గం బిఆర్ ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్‌తో కలిసి కమ్యూనిటిహాల్ నిర్మాణ పనులకు ఆయన శంఖు స్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.సిహెచ్,ఆనంద్‌కు మార్‌గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌ల్లో ప్రభుత్వ సహకారంతో అనేక అభివృద్ధిపనులను చేపట్టినట్లు తెలిపారు.

### తెలంగాణ భజరంగ్‌సేనా ఉపాధ్యక్షులుగా ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త నియామకం



అఫ్జల్‌గంజ్,జనవరి 8ప్రభాతవార్త: సమాజంలో నిరుపేదలకు సేవ కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నట్లు నూతనంగా తెలంగాణ భజరంగసేనా ఉపాధ్యక్షులుగా నియమితులైన ఎన్.ఆర్లక్ష్మన్‌రావు గుప్త పేర్కొన్నారు.తెలంగాణ భజరంగ్‌సేనా ఉపాధ్యక్షులుగా నియమితులుగా ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్తను రాష్ట్ర అధ్యక్షులు శివప్రసాద్ నియామక పత్రాన్ని అందచేశారు.అంతకు ముందు హన్‌మాన్‌చాలీ సా,పరాయణం చేశారు.ఈకార్యక్రమంలో భజరంగ్‌సేనా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో రామశతకం ఆవిష్కరణ


రామశతకం కావ్యావిష్కరిస్తున్న దృశ్యం

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 8, ప్రభాతవార్త : కూకట్‌పల్లిలోని భారత వికాసపరిషత్ ఛారిటబుల్ ట్రస్ట్, వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో బివిపి సత్సంగ్ హాలులో వివేకానంద 160వ జయంతిని పురష్కరించుకుని ఆదివారం భువనవిజయం సాహిత్య రూపకం, హాస్యబ్రహ్మ డా.టి.శంకరనారాయణ రచించిన రామశతకం కావ్యావిష్కరణ జరిగాయి. తెలంగాణ అధికార భాషా సంఘం అధ్యక్షులు మంత్రి శ్రీదేవి ముఖ్య అతిథిగా, మాజీ శాసనమండలి సభ్యులు ఎం.రామచంద్రరావు ఆవిష్కర్తగా అశ్విని సుబ్బారావు అధ్యక్షులుగా మావుదూరి సూర్యనారాయణ మూర్తి సమీక్షకులుగా మరుమాముల దత్తాత్రేయశర్మ అంకితస్వీకర్తగా, సాధన నరసింహాచార్య సమన్వయ కర్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ తెలుగు భాషా సాహిత్యాలను పరిరక్షించడానికి, ధర్మయ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. హాస్యావధాని అయిన శంకరనారాయణ సీరియస్‌గా ఉండే రామశతకాన్ని రచించడం అభినందనీయమని, అందరూ తప్పక చదవవలసిన పుస్తకం అని కొనియాడారు. కాలాలు మారుతున్నా విలువలు మారవని, ఆ విలువలను ఇటువంటి శతకాల ద్వారా అందరికీ అందించాలని కోరారు.

## ఏపిలోనూ బిఆర్ఎస్ తిరుగులేనిశక్తిగా ఎదుగుతుంది

**దళిత మహిళా మండలి గౌరవ సలహాదారు టి.రమణయ్య**

హైదరాబాద్, జనవరి 8,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో అద్భుతమైన పాలన అందిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఏపీలోనూ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని దళితమహిళా మండలి గౌరవ సహాదారు టి.రమణయ్య అన్నారు. ఇందిరానగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సిఎం కెసిఆర్ చాలా చక్కగా తీర్చిద్దారని ..ఏపీలోనూ పాలన అందించడానికి కృషి జరుగుతుందన్నారు. తెలంగాణలో దళితబంధు, రైతుబంధు, కళ్యాణలక్ష్మీ, ఆసరా వంటి పథకాలు ప్రజలకు దగ్గరగా చేరువయ్యాయన్నారు. దళితులకు సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ అహర్నిషలు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీని దేశవ్యాప్తంగా బలోపేతం చేయడం కోసం ఆయన చేస్తున్న కృషి దళితజాతి అండగడా ఉంటుందన్నారు.అలాగే ఆంధ్రప్రదేశ్‌లో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి, సభ నిర్వహాణకు ఏపి బిఆర్ఎస్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్ ,చింతల పార్థసారథి, రావెలే కిశోర్‌బాబులు చర్యలు చేపడుతున్నారని పలవురు వైఎస్సార్‌సిపి నేతలు బిఆర్ఎస్ పార్టీని సపోర్టు చేస్తున్నారని ఇది మంచి పరిణామమని రమణయ్య పేర్కొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి అన్నివిధాల కృషి చేస్తా : ఎమ్మెల్యే వివేకానంద

పేట్‌బషీరాబాద్,జనవరి 8 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం టీఎస్‌యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం జర్నలిస్టుల సంక్షేమానికి అన్నివి ధాల కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు ముక్కర్ల లాలయ్య, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జయసింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌కుమార్, కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షుడు పురుషోత్తం, మేడ్చల్ మండల అధ్యక్షుడు జనార్ధన్ శ్రీరాములు, రత్నం, కృపాకర్, తిరుపతి, సింహచలం, హరేరామ్ తదితరులు పాల్గొన్నారు.

## పరుచూరిబ్రదర్స్‌కు 'ఎన్టీఆర్ విశిష్ట రచనా పురస్కారం

చిక్కడపల్లి, జనవరి 8 ప్రభాతవార్త: 'సాంస్కృతికబంధు' సారిపల్లి కొండలరావు సారథ్యంలో, యువకళావాహిని ఆధ్వర్యంలో విశ్వవిఖ్యాతనట సార్వభౌమ ఎన్టీ.రామారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా 'స్టార్‌రైటర్స్' పరుచూరిబ్రదర్స్ పరుచూరి వెంకటేశ్వర్‌రావు, పరుచూరి గోపాలకృష్ణకు 'ఎన్టీఆర్ విశిష్ట రచనా పురస్కార ప్రదానం' కార్యక్రమాన్ని 11న నగరంలోని రవీంద్రభారతిలో నిర్వహించబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధ్యక్షుడు, వ్యాఖ్యానవాచస్పతి లంకా లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి జి.మల్లికార్జునరావు వివరించారు. డాక్టర్ అక్కినేని నాటకకళాపరిషత్ అధ్యక్షుడు సారిపల్లి కొండలరావు అధ్యక్షతన జరిగే ఈ ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి హాజరై సత్కరిస్తారని, కార్యక్రమంలో ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ అధ్యక్షుడు జి.ఆదిశేష గిరిరావు, ప్రముఖ రాజకీయవేత్త, మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వర రావు, ప్రముఖ సినీ దర్శకులఉ బి.గోపాల్, రామరాజు ఫౌండేషన్ అధినేత డాక్టర్‌రామరాజు శ్రీనివాసరావు, ప్రముఖ సినీనటి శివపార్వతి, అంతర్జాతీయనటులు గుమ్మడి గోపాలకృష్ణ, ప్రగ్మా హాసిటల్స్ అధినేత డాక్టర్ వంశీ మోహన్, పద్మరత్న సమర్పకులు డాక్టర్‌వెనిగెళ్ళ రాంబాబు, ఎన్వీ.రామారావు తదితరులు పాల్గొంటారన్నారు. గాయనీ మణిశాస్త్రి నిర్వహణలో 'నందమూరి నాయికలు-నవరస గీత మాలికలు' పేరుతో గాయనీ గాయకులు డి.ఎ.మిత్ర, సురేఖామూర్తి, వినోద్‌బాబు గానం చేస్తారన్నారు.

## అపార్ట్‌మెంట్ వాసుల అభివృద్ధికి తనవంతు కృషి : ప్రభుత్వవిప్ గాంధీ

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 8, ప్రభాతవార్త : వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ అపార్ట్‌మెంట్స్ అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అదనపు గదులను ఆదివారం ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానందనగర్ అపార్ట్‌మెంట్స్ అసోసియేషన్ వారి కార్యాలయంలో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అదనపు గదులను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఇవి గెస్ట్ రూములుగా వాడుకోవచ్చునని, కాలనీ వాసులకు ఎంతగానో ఉపయోగపడుతాయని, అన్ని హంగులతో సకల సౌకర్యాలతో గదులను నిర్మించడం చాలా అభినందించదగ్గ విషయమని అన్నారు. కాలనీ అభివృద్ధికి నావంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, జి.పెద్దభాస్కర్‌రావు, ఎన్.చంద్రకాంత్‌రావు, రాంచందర్, ఆపార్ట్‌మెంట్స్ అసోసియేషన్ సభ్యులు వాసుదేవరావు, వెంకట్‌రావు, శ్రీనివాసులు, చెన్నాలు, శంకర్‌రావులు పాల్గొన్నారు.

## అంచెలంచెలుగా అభివృద్ధి పనులు


పురానాపూల్‌లో అధికారులతో కలిసి సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్ సున్నంరాజ్‌మోహాన్

పురానాపూల్, జనవరి 8 ప్రభాతవార్త: కుల, మతాలకు అతీతకంగా డివిజన్ పరిధిలోని అంచెలంచెలుగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు పురానాపూల్ డివిజన్ మజ్లీస్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహాన్ తెలిపారు.జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు,స్థానిక ప్రజలతో కలిసి చిన్నబజార్,గొల్లడికిడి,ఎస్.వి.నగర్, పార్దివాడ,శివనగర్‌తదితర బస్తీలతోపాటు ప్రధాన రహదారులపై గుంతల మయంగా మారిన రహదారులపై నూతన రోడ్లను వేయాలని కోరారు. త్వరంలోనే బిటి రోడ్లు వేయనున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహాన్‌కు తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు మజ్లీస్,శ్రీనివాస్ గౌడ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కవులకు నిరంతర అధ్యయనం ఎంతో అవసరం

**మల్కాజ్‌గిరి-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ డా. ఏనుగు నరసింహారెడ్డి**


సత్యవాక్కులు గ్రంథావిష్కరణ కావిస్తున్న నరసింహారెడ్డి, రాజారావు, సత్యవీణ, సీతలక్ష్మి

రవీంద్రభారతి, జనవరి 8 ప్రభాతవార్త : ఆధునిక కవిత్వం అనేక రూపాల్లో అనేక విధాలుగా రాస్తున్నారని, వీటిని ప్రక్రియలు అనకుండా ఫామ్స్ కవిత రూపాలనాలని, అన్ని ప్రక్రియల్లో రాయగలం అనుకోవడం కవులకు సరైంది కాదని, కవిత్వాన్ని రాసేవారు నిరంతరం అధ్యయనం ఎంతో అవసరమని ప్రముఖ కవి, మల్కాజ్‌గిరి-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టరు డా. ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో దర్పణం సాహిత్య వేదిక ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో సంస్థ అధ్యక్షుడు డా. రాజారావు సూర్యప్రకాష్ అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. ఏనుగు నరసింహారెడ్డి హాజరైన ఇతర అతిథులు చీదెళ్ల సీతలక్ష్మి, ఎం.సంతోష్, హరికృష్ణ, రవికుమార్, చంద్రప్రకాష్ గుప్తా, మనోహర్‌రెడ్డి, వెంకటస్వామి, గోపాల్, రాజశ్రీ, బ్రహ్మానందం తదితరులతో కలిసి కవయిత్రి మొండ్రేటి సత్యవీణ ఆధునిక లఘు కవితా ప్రక్రియల్లో రచించిన సత్యవాక్కులు గ్రంథ ఆవిష్కరణ కావించి సత్యవీణ రానున్న రోజుల్లో మరిన్ని మంచి కవిత్వాన్ని అందించాలని, సత్యవాక్కులు గ్రంథం చాలా బాగుందని ప్రశంసించారు. డా. రాజారావు అధ్యక్షోపన్యాసంలో దర్పణం సాహిత్య వేదిక కొత్త కవులను ప్రోత్సహిస్తూ వారి కవితలను మెరుగుదిద్దుతూ ప్రచురణకు మార్గదర్శకంగా ఉంటుందని, అదే పరంపరలో నేడు సత్యవీణ రచించిన సత్యవాక్కులు గ్రంథావిష్కరణకు సహకరించామని పేర్కొన్నారు. అనంతరం కవి, రచయిత డా. దీపక్‌న్యాతి పుస్తక సమీక్ష కావించారు.

## కేంద్రం అవలంబిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోవాలి

**ఏఐకేఎంఎస్ ప్రధాన కార్యదర్శి విజ్జుకృష్ణ**


రాష్ట్ర సదస్సునుద్దేసించి ప్రసంగిస్తున్న విజ్జుకృష్ణ

ధర్నాచౌక్, జనవరి 8, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని ఏఐకేఎంఎస్ ప్రధాన కార్యదర్శి విజ్జుకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో సీఐటీయూ, రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరై విజ్జుకృష్ణ మాట్లాడుతూ మోడీ కార్పోరేట్ విధానాల వల్ల కార్మికులు, రైతులు, వ్యసాయ కార్మికుల ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని ఆరోపించారు. బడా పారిశ్రామికవేత్తల ప్రయోజనాల కోసం కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చాలని చూస్తోందని ధ్వజమెత్తారు. రైతాంగ పోరాటంతో మూడు వ్యవసాయ చట్టాలను రద్దుచేస్తున్నట్లు ప్రకటించినప్పటికీ, దొడ్డిదారిలో వాటిని అమలు చేసేందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఏప్రిల్ 5న ఢిల్లీ మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ఈ రాష్ట్ర సదస్సుకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు జి.నాగయ్య, తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు పోతనేని సుదర్శన్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఏఐఏడబ్ల్యూయూ జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, సీఐటీయూ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబా, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి టి.సాగర్, నాయకులు ఆర్.వెంకట్రాములు, సారంపల్లి మల్లారెడ్డి, జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నర్సింహారెడ్డి, ఎస్.రమ, పద్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రినగర్‌లో ఓపెన్ జిమ్ ప్రారంభం

పేట్‌బషీరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి గాయత్రినగర్ పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను, హోమియో మెడికల్ క్యాంపును ఆదివారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. మెడికల్ క్యాంపుకు సహకారం అందించిన డాక్టర్ కేర్ హోమియోపతి వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సుమీర్‌సింగ్, సంజీవరెడ్డి, సుభాష్, శ్రీదేవి, రాజు, బ్రిజేస్‌జా,రామకృష్ణ,శర్మ,వార్డు సభ్యులు సుధాకర్ గౌడ్, ఇందిరారెడ్డి, నాయకులు కుంట సిద్ధిరాములు, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి శాంతి,ప్రేమ అందించాలి : శ్రీగణేష్

కంటోన్మెంట్, జనవరి 8 ప్రభాతవార్త: నేటి సమాజానికి శాంతి, ప్రేమను, అందించాలనే గొప్ప సంకల్పం యేసు క్రీస్తుకు ఉందని కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ నాయకుడు ఎన్.శ్రీగణేష్ తెలిపారు. తిరుమలగిరి యూత్ అసోసియేషన్ నాయకుడు శ్రీకాంత్ బృందం ఆధ్వర్యంలో ఆదివారం 7వ వార్డు తిరుమలగిరిలో నిర్వహించిన క్రిస్మస్ క్రిబ్ కింగ్స్ ఫెస్టివెల్ ఉత్సవాల్లో పాల్గొని ఆయన ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.